తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ | సంపుటి : 5 | సంచిక : 318 | ఎడిటర్ - డా. బి. అనిల్ కుమార్ | ఆదివారం 31.05.2026 | పేజీలు : 12 | వెల : 6/-

# మంత్రి 'మాస్క్' స్ట్రీట్ ఆపరేషన్





- తిరుచెందూరు మురుగన్ ఆలయంలో అర్చకుల గుట్టురట్టు
- సామాన్య భక్తుడిగా వెళ్లిన మంత్రి రమేష్
- రూ. 4,000 వసూలు చేసిన పూజారి
- గూగుల్ పే సాక్ష్యంతో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న వైనం... ముగ్గురు సస్పెండ్
- అరుణాచలం, కాంచీపురం ఆలయాలపై కూడా దృష్టి పెట్టాలంటున్న భక్తులు

2

విజేత, ఎడిటర్ డా.బి,అనిల్ కుమార్, చెన్నై ..

## సీబీఎస్ఈ వ్యవహారంపై కేటీఆర్ ఫైర్..

### - కేంద్రం బదులివ్వాలని డిమాండ్!


- గ్లోబరీనా దొంగ దారి: పేరు మార్చుకుని సీబీఎస్ఈ కాంట్రాక్ట్!
- నాడు కేసీఆర్ సర్కార్ కొరడా.. నేడు కేంద్రం అండ?
- దేశ భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న సీబీఎస్ఈ తీరు
- పోరాడుతున్న విద్యార్థులకు అభినందనలు తెలిపిన కేటీఆర్



**విజేత, హైదరాబాద్, మే 30 :** తెలంగాణలో 2019 ఇంటర్ ఫలితాల్లో గందరగోళం సృష్టించిన 'గ్లోబరీనా' సంస్థే పేరు మార్చుకుని సీబీఎస్ఈ కాంట్రాక్టు దక్కించుకుని దేశవ్యాప్తంగా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గతంలో తమ ప్రభుత్వం ఆ సంస్థపై ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణ జరిపించి కోర్టులో కేసులు వేయడమే కాకుండా అధికారులను సైతం తొలగించిందని గుర్తుచేసిన ఆయన, ఆ చరిత్రను ఉద్దేశపూర్వకంగా విస్మరించిన సీబీఎస్ఈ.. నిబంధనలను సైతం తుంగలో తొక్కి ఆ అసమర్థ సంస్థకు ఎలా కాంట్రాక్ట్ కట్టబెట్టిందో కేంద్ర ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని 'ఎక్స్' వేదికగా డిమాండ్ చేశారు. మార్కుల వ్యవహారంపై అలుపెరగని పోరాటం చేస్తూ పాలకులను నిలదీస్తున్న విద్యార్థుల స్ఫూర్తిని కొనియాడిన కేటీఆర్, ఇలాంటి అవినీతిమయమైన వ్యవస్థల పునాదులపై దేశ భవిష్యత్తును నిర్మించలేమని స్పష్టం చేశారు.

## దేశంలో భారీ ఉగ్ర కుట్రకు ప్లాన్

### - పాక్ ఐఎస్ఐ, దావూద్ ఇబ్రహీంతో సంబంధాలున్న 9 మంది అరెస్ట్




భారీ ఉగ్ర కుట్రను భగ్నం చేసిన ఢిల్లీ పోలీసులు

అణు కేంద్రాలు, విమానాశ్రయాలపై దాడులకు ప్రణాళికలు

నిందితుల నుంచి భారీగా ఆయుధాలు, మందుగుండు స్వాధీనం

2

## తెలంగాణ ఎడ్‌సెట్ 2026 ఫలితాలు విడుదల




**విజేత, హైదరాబాద్, మే 30 :** తెలంగాణలో బీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన టీజీ ఎడ్‌సెట్-2026 ఫలితాలు విడుదలయ్యాయి. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రతాప్ రెడ్డి ఈ ఫలితాలను వెల్లడించారు. ఈ పరీక్షలో మొత్తం 96.95 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు వారు తెలిపారు. ఈ ఏడాది ఎడ్‌సెట్‌కు మొత్తం 35,600 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, వారిలో 29,342 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 28,446 మంది అర్హత సాధించినట్లు ప్రకటించారు. బానోత్ అజిత్ సాయి ప్రథమ ర్యాంకు సాధించి టాపర్‌గా నిలిచారు. ఎడ్‌సెట్ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు రాష్ట్రంలోని వివిధ కళాశాలల్లో రెండేళ్ల బీఈడీ కోర్సులో చేరేందుకు అర్హులు. అభ్యర్థులు తమ ర్యాంక్ కార్డులను అధికారిక వెబ్‌సైట్ https://edcet.tgche.ac.in/ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు సూచించారు.

## గ్యాస్ సిలిండర్ నుంచి క్రెడిట్ కార్డుల వరకు..

### జూన్ 1 నుంచి కీలక మార్పులు!



- జూన్ 1 నుంచి మారనున్న పలు ఆర్థిక నియమాలు
- ఎల్పీజీ సిలిండర్ల ధరలను సమీక్షించనున్న ఆయిల్ కంపెనీలు
- క్రెడిట్ కార్డుల రివార్డులు, ఛార్జీలలో మార్పులు
- జూన్ 14తో ముగియనున్న ఉచిత ఆధార్ అప్‌డేట్ గడువు
- ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను సవరించే అవకాశం

2

## రాష్ట్ర ప్రభుత్వం చేతకానితనాన్ని కేంద్రంపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారు

### - కిషన్ రెడ్డి



- రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్న కిషన్ రెడ్డి
- రైతులు ఇబ్బంది పడుతుంటే.. మంత్రులు ఏసీ రూముల్లో గడుపుతున్నారని విమర్శ

**విజేత, హైదరాబాద్, మే 30**
మార్పు పేరుతో దొంగ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ రైతాంగం పట్ల నిర్లక్ష్యంగా, నిస్సిగ్గుగా వ్యవహరిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దళారులు, రైస్ మిల్లర్ల చేతుల్లో చిక్కి రైతులు విలవిలలాడుతుంటే, మంత్రులు ఏసీ రూముల్లో గడుపుతున్నారని మండిపడ్డారు. ధాన్యం సేకరణలో రాష్ట్ర ప్రభుత్వ చేతకానితనాన్ని కేంద్రంపై నెట్టేయాలని చూస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. కేంద్రం ఎప్పుడూ తెలంగాణ నుంచి ఇతర రాష్ట్రాల కంటే ఎక్కువ ధాన్యాన్ని సేకరిస్తోందని స్పష్టం చేశారు. 52.24 లక్షల మెట్రిక్ టన్నుల ఒప్పందానికి గాను, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 51 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించగలిగిందని గణాంకాలను వెల్లడించారు. ఇక్కడ పండే నాణ్యమైన సన్న బియ్యాన్ని ఎక్కువ ధరకు ఇతర రాష్ట్రాలకు అమ్ముకుంటూ, పేద ప్రజలకు మాత్రం ఇతర రాష్ట్రాల నుండి తెచ్చిన నాసిరకం బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కేవలం కమీషన్లు, భూ దందాలపైనే శ్రద్ధ పెడుతూ, రైతుల ఉసురు పోసుకుంటున్నాయని కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్ట్

- సింగరేణిపై అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో కేసు నమోదు చేసిన పోలీసులు
- డీజీపీకి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు
- సింగరేణి ఆస్తులు తగుల బెట్టాలంటూ బాల్క సుమన్ మాట్లాడిన వీడియో వైరల్




2

## మరో ఆపరేషన్ సిందూర్‌కు సైన్యం సిద్ధం.. ఆర్మీ చీఫ్ కీలక వ్యాఖ్యలు

- త్రివిధ దళాల మధ్య సమన్వయం పెంపు
- ఆధునిక యుద్ధ తంత్రంపై ప్రత్యేక దృష్టి
- సరిహద్దుల్లో నిరంతర నిఘా ఏర్పాటు
- సైనికులు, పౌరుల రక్షణకు ప్రాధాన్యం
- అధికారిక సమాచారాన్నే నమ్మాలని ప్రజలకు పిలుపు

**విజేత, న్యూ ఢిల్లీ , మే 30 :** భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది శని వారం కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరే షన్ సిందూర్ 2.0 కోసం త్రివిధ దళా లు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. సరిహద్దుల్లో ప్రస్తుత ప్రశాంతత కేవలం తాత్కాలికమేనని తెలిపారు. శత్రు దేశాల కదలికలపై నిరంతరం నిఘా ఉంచామని స్పష్టం చేశారు. ఆధునిక యుద్ధ తంత్రంలో భాగంగా త్రివిధ దళాల మధ్య సమన్వయం పెంచుతున్నట్లు ద్వివేది తెలిపారు. యుద్ధరంగంలో ప్రతి కదలిక స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు. అందుకే సైనికులతో పాటు






పౌరుల రక్ష ణకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. 24 గంటలూ రక్షణ దళాలు అప్రమత్తంగా ఉంటున్నాయని వివరించారు. సమా చార యుద్ధంలో విజయం సాధించా లంటే దేశ ప్రజల మద్దతు ఎంతో అవసరమని జనరల్ ద్వివేది పేర్కొన్నారు. అధికారిక సమాచారాన్ని మాత్రమే ప్రజలు విశ్వసించాలని పిలుపునిచ్చారు. దేశమంతా ఒకే తాటిపైకి వచ్చినప్పుడే శత్రువుపై విజయం సాధ్యమవుతుందని వివరించారు.

# దేశానికి రుతుపవనాల షాక్..
## ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం!

మొదటిపేజీ తరువాయి..

విజేత, హైదరాబాద్ : ఈ ఏడాది దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు బలహీనంగా ఉండే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తన తాజా నివేదికలో వెల్లడించింది. 2026 రుతుపవనాలకు సంబంధించి విడుదల చేసిన దీర్ఘకాలిక అంచనాల ప్రకారం, జూన్ నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో వర్షపాతం దీర్ఘకాల సగటు (ఎల్‌పీఏ)లో కేవలం 90 శాతానికి పరిమితం కావొచ్చని తెలిపింది. ఈ అంచనాల్లో 4 శాతం అటూఇటూగా మార్పులు ఉండొచ్చని పేర్కొంది. దీంతో ఈసారి వర్షపాతం 'సాధారణం కంటే తక్కువ' కేటగిరీలోకి వస్తుందని, ఇది వ్యవసాయ రంగం, జలవనరులు, దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ అంచనాలకు ప్రధాన కారణంగా పసిఫిక్ మహాసముద్రంలోన బలపడుతున్న ఎల్ నినో పరిస్థితులను ఐఎండీ పేర్కొంది. ఎల్ నినో సాధారణంగా రుతుపవన వ్యవస్థను బలహీనపరుస్తుంది. మరోవైపు, రుతుపవనాలకు మేలు చేసే ఇండియన్ ఓషన్ డైపోల్ (ఐఓడీ) ప్రస్తుతం తటస్థంగా ఉందని, రుతుపవన కాలంలో కూడా అలాగే కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. ఈ పరిస్థితుల నేపథ్యంలో, ఈ సీజన్‌లో సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదయ్యేందుకు 84 శాతం అవకాశం ఉందని ఐఎండీ స్పష్టం చేసింది. ఇటీవలి సంవత్సరాలలో ఇది అత్యంత బలహీనమైన రుతుపవన సీజన్లలో ఒకటిగా నిలిచిపోయే ప్రమాదం ఉంది.

# బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్ట్

విజేత, హైదరాబాద్ : బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్టయ్యారు. సింగరేణి పై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లుగా ఫిర్యాదు రావడంతో పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఈరోజు అతనిని అదుపులోకి తీసుకుని, కోర్టుకు తరలించారు. ఇటీవల పార్టీ కార్యక్రమంలో మాట్లాడిన మాటలు వివాదాస్పదమయ్యాయి. దీంతో బాల్క సుమన్‌ను వెంటనే అరెస్టు చేయాలని, ఆయన లాంటి వ్యక్తులు సమాజంలో ఉండకూడదని కాంగ్రెస్ నాయకులు డీజీపీకి లేఖ ఇచ్చారు.

### బాల్క సుమన్ ఏమన్నారు?

బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నిరసనలు తెలిపేందుకు రైతులు, కార్మికులు రావడం లేదని వ్యాఖ్యానించారు. కాబట్టి బీఆర్ఎస్ నాయకులే మిలిటెంట్ తరహా ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. అవసరమైతే రోడ్లపై గొడవలు చేయాలని, సింగరేణి కార్యాలయాన్ని, ఆస్తులను ధ్వంసం చేయాలని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. ఆయన వ్యాఖ్యలు హింసను ప్రేరేపించేలా ఉన్నాయని పలువురు మండిపడ్డారు. సింగరేణి జీఎం కార్యాలయం, సింగరేణి భవన్ తగులబెట్టాలని బాల్క సుమన్ పిలుపునిచ్చారని, ఇది సరికాదని కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ కూడా ఆందోళన వ్యక్తం చేసింది.

## గ్యాస్ సిలిండర్ నుంచి క్రెడిట్ కార్డుల వరకు..
# జూన్ 1 నుంచి కీలక మార్పులు!

విజేత, హైదరాబాద్ : జూన్ 1 నుంచి దేశవ్యాప్తంగా పలు కీలక ఆర్థిక నిబంధనలు మారబోతున్నాయి. ఎల్పీజీ సిలిండర్ ధరల నుంచి క్రెడిట్ కార్డులు, ఆధార్ అప్‌డేట్ వరకు అనేక అంశాల్లో కొత్త రూల్స్ అమల్లోకి రానున్నాయి. ఈ మార్పులు నేరుగా సామాన్యుల నెలవారీ బడ్జెట్‌పై ప్రభావం చూపనున్నాయి. ప్రతి నెలా మాదిరిగానే, ప్రభుత్వ రంగ ఆయిల్ కంపెనీలు జూన్ 1న ఎల్పీజీ సిలిండర్ల ధరలను సమీక్షించనున్నాయి. అంతర్జాతీయ ఇంధన ధరలకు అనుగుణంగా గృహ, వాణిజ్య సిలిండర్ల ధరలలో మార్పులు ఉంటాయి. ఇది వినియోగదారుల ఖర్చులపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. అంతర్జాతీయ చమురు ధరలకు అనుగుణంగా సిలిండర్ ధరలను ప్రతి నెల సమీక్షిస్తారు. మరోవైపు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) పాలసీ వైఖరిని అనుసరించి, పలు బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్లు, రుణాలపై వడ్డీ రేట్లను సవరించే సూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే కొన్ని బ్యాంకులు ఎఫ్‌డీ రేట్లను తగ్గించాయి. అలాగే, కొన్ని బ్యాంకులు తమ క్రెడిట్ కార్డుల నిబంధనలను మారుస్తున్నాయి. రివార్డు పాయింట్లు, లావాదేవీల ఛార్జీలు, లాంజ్ యాక్సెస్ వంటి ప్రయోజనాల్లో మార్పులు ఉండనున్నాయి. సంబంధిత బ్యాంకులు జారీ చేసిన కొత్త నిబంధనలను సరిచూసుకోవాలని వినియోగదారులకు సూచించారు. అత్యంత ముఖ్యంగా, ఆధార్ కార్డులో వివరాలను ఉచితంగా ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసుకునేందుకు యూఐడీఏఐ కల్పించిన గడువు జూన్ 14తో ముగియనుంది. ఆ తర్వాత చిరునామా వంటి వివరాలను మార్చుకోవాలంటే ఫీజు చెల్లించాల్సి రావచ్చు. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) మ్యూచువల్ ఫండ్ల లావాదేవీలను వేగవంతం చేసేందుకు తెచ్చిన కొత్త నిబంధనలు కూడా జూన్ నుంచి దశలవారీగా అమల్లోకి రానున్నాయి.

# మంత్రి 'మాస్క్' స్ట్రీట్ ఆపరేషన్



విజేత, ఎడిటర్ డా. బి. అనిల్ కుమార్, చెన్నై

దైవ సన్నిధిలో సామాన్య భక్తులకు జరుగుతున్న అన్యాయాన్ని, కొందరు అర్చకుల ధనదాహాన్ని తమిళనాడు దేవాదాయ శాఖ మంత్రి రమేష్ నడిరోడ్డుపైకి లాగారు. తిరుచెందూరు సుబ్రమణ్యస్వామి (మురుగన్) ఆలయంలో సామాన్య భక్తుడి వేషంలో వెళ్లిన మంత్రి అవినీతి తిమింగలాలకు ముకుతాడు వేశారు.ఈ మెరుపు దాడితో తమిళనాడు వ్యాప్తంగా ఉన్న ప్రముఖ దేవాలయాల అర్చకుల్లో వణుకు మొదలైంది.

### ఏం జరిగిందంటే..?

తిరుచెందూరు మురుగన్ ఆలయంలో విఐపి దర్శనాల పేరిట కొందరు అర్చకులు, సిబ్బంది భారీగా వసూళ్లకు పాల్పడుతున్నారనే ఫిర్యాదులు మంత్రి రమేష్‌కు అందాయి. దీంతో రంగంలోకి దిగిన మంత్రి, ఎవరికీ అనుమానం రాకుండా ముఖానికి మాస్క్ ధరించి, సాధారణ భక్తుడిలా క్యూలైన్ లోకి వెళ్లారు.సరిగ్గా అదే సమయంలో అక్కడ ఉన్న ఒక అర్చకుడు మంత్రిని గమనించి, క్యూలైన్‌తో సంబంధం లేకుండా నేరుగా విఐపి దర్శనం చేయిస్తానని నమ్మబలికాడు. అందుకు ప్రతిఫలంగా ఏకంగా రూ. 4,000 డిమాండ్ చేశాడు. మంత్రి సరేనంటూ తన మొబైల్ ద్వారా సదరు అర్చకుడికి గూగుల్ పే (Google Pay) లో రూ. 4,000 నగదును బదిలీ చేశారు.

### మాస్క్ తీయగానే మైండ్ బ్లాక్!

డబ్బులు తీసుకున్న అర్చకుడు గర్భగుడిలోకి తీసుకెళ్లి దర్శనం చేయించాడు. దర్శనానంతరం గర్భగుడి వెలుపలికి రాగానే మంత్రి రమేష్ తన ముఖానికి ఉన్న మాస్క్‌ను తొలగించారు. ఎదురుగా ఉన్నది సాక్షాత్తూ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అని తెలియడంతో సదరు అర్చకుడికి మైండ్ బ్లాక్ అయ్యింది. భయంతో అక్కడి నుంచి పరారయ్యేందుకు ప్రయత్నించగా, మంత్రి వెంట ఉన్న భద్రతా సిబ్బంది అతడిని పట్టుకున్నారు.డిజిటల్ సాక్ష్యాలు స్పష్టంగా ఉండటంతో సదరు అవినీతి అర్చకుడితో పాటు,అతనికి సహకరించిన ఇద్దరు ఆలయ భద్రతా సిబ్బందిని మంత్రి అక్కడికక్కడే సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు."దేవుడి సన్నిధిలో వ్యాపారం చేస్తే సహించేది లేదు. ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తప్పవనీ మంత్రి రమేష్ హెచ్చరించారు.

### అరుణాచలం, కాంచీపురంపై కూడా కన్నేయండి ..

మంత్రి రమేష్ తీసుకున్న ఈ సాహసోపేతమైన చర్యపై సామాన్య భక్తుల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. గంటల తరబడి క్యూలైన్లలో నిలబడే తమకు ఈ స్ట్రింగ్ ఆపరేషన్ ఎంతో ఉపశమనాన్ని ఇచ్చిందని భక్తులు కొనియాడుతున్నారు.ఇదే క్రమంలో భక్తులు ప్రభుత్వం ముందు మరో డిమాండ్‌ను ఉంచుతున్నారు. తమిళనాడులో నిత్యం లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అరుణాచలం (తిరువణ్ణామలై), కాంచీపురం (వరదరాజ పెరుమాళ్, కామాక్షి అమ్మవారి దేవాలయాలు) పుణ్యక్షేత్రాలలో కూడా ఇదే స్థాయి లో అంతర్గత అవినీతి, దళారుల దోపిడీ జరుగుతోందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అ రుణాచ ల ంలో గిరిప్రదక్షిణ,పౌర్ణమి రోజుల్లో విఐపి పాసుల పేరిట, త్వరితగతిన దర్శనం చేయిస్తామంటూ దళారులు సామాన్యులను పీల్చి పిప్పి చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.కాంచీపురంలో ప్రసిద్ధ ఆలయాల్లో స్థానిక సిబ్బంది, కొందరు అర్చకులు సిండికేట్‌గా మారి ప్రత్యేక దర్శనాల పేరుతో భారీగా వసూలు చేస్తున్నట్లు భక్తులు చెబుతున్నారు.తిరుచెందూరు తరహాలోనే మంత్రి వర్యులు అరుణాచలం, కాంచీ దేవాలయాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి, అక్కడ కూడా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు (స్టింగ్ ఆపరేషన్లు) నిర్వహించాలని, అప్పుడే తమిళనాడులోని దేవాలయాలు అవినీతి రహితంగా మారుతాయని సామాన్య భక్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## డీకే శివకుమార్ ప్రమాణస్వీకారానికి
# ముహూర్తం ఫిక్స్!




విజేత, హైదరాబాద్ : కర్ణాటక కొత్త ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ జూన్ 3న పదవీ బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం అందుతోంది. ప్రమాణ స్వీకార కార్యక్రమంపై చర్చించేందుకు శివకుమార్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రతినిధి బృందం ఈరోజు గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్‌తో సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. గురువారం మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రాజీనామా చేసినప్పటి నుంచి ఈ ప్రమాణ స్వీకార తేదీపై రాష్ట్ర రాజకీయాల్లో ఉత్కంఠ కొనసాగుతోంది. డీకే శివకుమార్ దైవభక్తి గల వ్యక్తి కావడంతో తన వ్యక్తిగత జ్యోతిష్యుడిని సంప్రదించిన తర్వాతే జూన్ 3న ప్రమాణం చేయాలని నిర్ణయించుకున్నట్లు కాంగ్రెస్ వర్గాల నుంచి సమాచారం వస్తోంది. ఈ కొత్త మంత్రివర్గ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని హంగు ఆర్భాటాలు లేకుండా సాదాసీదాగా నిర్వహించాలని డీకే భావిస్తున్నట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. మరోవైపు మంత్రివర్గ కూర్పు, సిద్ధరామయ్య వర్గాన్ని సర్దుబాటు చేయడంపై ఢిల్లీలో ముమ్మర చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈరోజు సాయంత్రం బెంగళూరులో పార్టీ ఎమ్మెల్యేలు సమావేశమై శాసనసభాపక్ష నేతను ఎన్నుకోనున్నట్లు సమాచారం. దీనికి ఆపద్ధర్మ సీఎం సిద్ధరామయ్య నేతృత్వం వహించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. డీకేను సీఎల్‌పీ నేతగా ఎన్నుకోవడం లాంఛనంగా కనిపిస్తోంది.

# దేశంలో భారీ ఉగ్ర కుట్రకు ప్లాన్
### - పాక్ ఐఎస్ఐ, దావూద్ ఇబ్రహీంతో సంబంధాలున్న 9 మంది అరెస్ట్

మొదటిపేజీ తరువాయి..

విజేత, న్యూ ఢిల్లీ , మే 30 : దేశంలో భారీ ఉగ్రవాద కుట్రను ఢిల్లీ పోలీసు స్పెషల్ సెల్ భగ్నం చేసింది. పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ తోనూ, పరారీలో ఉన్న గ్యాంగ్‌స్టర్ దావూద్ ఇబ్రహీంతోనూ సంబంధాలున్న తొమ్మిది మందిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఢిల్లీ, ముంబై సహా దేశంలోని పలు ప్రాంతాల్లో విధ్వంసం సృష్టించేందుకు వీరు పథకం రచించినట్లు తెలిపారు. దేశంలోని అణు కేంద్రాలు, విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లు, విద్యుత్ ప్లాంట్లు, భద్రతా సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని దాడులకు ప్లాన్ చేసినట్లు అధికారులు గుర్తించారని తెలుస్తోంది. అరెస్టయిన వారిలో ఢిల్లీ, ముంబై, పంజాబ్‌కు చెందినవారితో పాటు కొందరు విదేశీయులు కూడా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుల నుంచి భారీ ఎత్తున ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. గత కొంతకాలంగా ఈ ముఠాపై నిఘా పెట్టిన పోలీసులు, సరైన సమయంలో వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఉగ్ర ముఠాకు సరిహద్దు ఆవల నుంచి అందుతున్న సహకారం, నిధుల సమీకరణ, విదేశీ హ్యాండ్లర్ల పాత్రపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల ఉగ్రవాద దాడుల హెచ్చరికల నేపథ్యంలో ఢిల్లీలో హై అలర్ట్ కొనసాగుతోంది.

# తెలంగాణలోని పలు జిల్లాలకు రెడ్ అలర్ట్



విజేత, హైదరాబాద్, మే 30 : హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలంగాణలోని పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. పలు జిల్లాల్లో తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశముందని హెచ్చరించింది. ఈరోజు మహబూబాబాద్, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో వడగాల్పులు తీవ్రంగా ఉండవచ్చని పేర్కొంది. ఈదురు గాలులు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశముందని హెచ్చరించింది. ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. సిద్దిపేట, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు కూడా ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. క్యములోనింబస్ మేఘాల ప్రభావం కారణంగా పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ఈరోజు ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల్లో వర్షాలకు ఆస్కారం ఉందని వెల్లడించింది. నేటి నుంచి నాలుగు రోజుల పాటు పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది.

విజేత రంగారెడ్డి
రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి

# ప్రభుత్వ జూనియర్ కళాశాలకై విద్యార్థుల ఎదురుచూపు

- **ప్రభుత్వ జూనియర్ కళాశాల లేక వేలాది మంది విద్యార్థులు ఇబ్బందులు**
- **ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కార్యదర్శి చరణ్ గౌడ్**

**విజేత చేవెళ్ల :** మొయినాబాద్ మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కార్యదర్శి చరణ్ గౌడ్అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు జూన్ 1వ తేదీ నుంచి తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ తరగతులు ప్రారంభం కానున్నాయి. అయితే మొయినాబాద్ మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు ప్రైవేట్ కళాశాలల వైపు మొగ్గు చూపాల్సిన పరిస్థితి ఏర్పడిందని.ప్రైవేట్ కళాశాలలు అధిక ఫీజులు వసూలు చేయడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువును కొనసాగించలేక డ్రాప్అవుట్ అయ్యే ప్రమాదం ఉంది. అంతేకాకుండా విద్యార్థులు విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుండటంతో సమయం, డబ్బు వృథా అవుతున్నాయి.మొయినాబాద్ మండలంలో వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసి విద్యార్థుల విద్యా హక్కును కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోందన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కళాశాల ఏర్పాటుకు




చర్యలు చేపట్టాలి.లేకపోతే భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కార్యదర్శి చరణ్ గౌడ్ హెచ్చరించారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో ఆనందోత్సవాల మధ్య ఆడపిల్ల కళ్యాణం

- **ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.**
- **కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ.**

విజేత, ఇబ్రహీంపట్నం : కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి , షాదీముబారక్ పథకాలు కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదని, ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని పెంచే గొప్ప కార్యక్రమంగా ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అభివర్ణించారు. శనివారం మంచాల మండలానికి చెందిన 53మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి , షాదీముబారక్ చెక్కులను ఇబ్రహీంపట్నంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆడబిడ్డల వివాహం కష్టాలతో జరగకుండా, ఆనందోత్సాహాల నడుమ జరగాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే మల్



రెడ్డి రంగారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు కోరిన విద్యార్థి నాయకులు

విజేత, దుండిగల్ : మండల పరిధిలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు, డొనేషన్లు వసూలు చేస్తున్నాయని ఆరోపిస్తూ టీపీసీసీ లీగల్ సెల్ మరియు ఆర్టీఐ డిపార్ట్మెంట్ జాయింట్ కన్వీనర్, ఉస్మానియా విద్యార్థి జేఏసీ నాయకుడు రాజేష్ నాయక్ ఆధ్వర్యంలో దుండిగల్ మండల విద్యాధికారి (ఎంఈవో) కృష్ణకి శనివారం వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా రాజేష్ నాయక్ మాట్లాడుతూ, కొన్ని ప్రైవేట్ పాఠశాలలు పుస్తకాలు, నోట్బుక్స్, యూనిఫార్మ్‌లు మరియు ఇతర విద్యా సామగ్రిని పాఠశా




లల ద్వారానే కొనుగోలు చేయాలని తల్లిదండ్రులను బలవంతం చేస్తున్నాయని ఆరోపించారు. మార్కెట్ ధరల కంటే అధిక ధరలకు ఈ వస్తువులను విక్రయించడం వల్ల మధ్యతరగతి మరియు పేద కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని తెలిపారు.అదేవిధంగా, ఫీజులతో పాటు "డొనేషన్" పేరుతో అదనపు మొత్తాలను వసూలు చేయడం విద్యా వ్యవస్థను వ్యాపారంగా మార్చే చర్యగా అభివర్ణించారు. ప్రభుత్వం జారీ చేసిన జీవోలు (GOలు) మరియు విద్యాశాఖ నిబంధనలను అన్ని ప్రైవేట్ పాఠశాలలు కచ్చితంగా అమలు చేసేలా ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని కోరారు.నిబంధనలను ఉల్లంఘిస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, అధిక ఫీజులు మరియు డొనేషన్ల వసూళ్లను అరికట్టేందుకు సంబంధిత పాఠశాల యాజమాన్యాలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని ఎంఈవోకు విజ్ఞప్తి చేశారు

# రోడ్డు సగం తొాగి వదిలేసారు

- **మూడు సంవత్సరాలు గడుస్తున్న పట్టించుకోని అధికారులు**
- **కంకర పోసి రోడ్డు వేయడం మర్చిపోయారు**

విజేత మహేశ్వరం : మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం దావత్ కూడా గ్రామం లో రోడ్ వెండింగ్ పనులు నిలిచిపోవడంతో గ్రామస్తుల ఇబ్బందులు పడుతున్నారు రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండల్ దావూద్ గూడా గ్రామం నుంచి పులిమామిడి వెళ్ళే రోడ్డు వర్క్ ఆగిపోయి ఇప్పటికి 2 సంవత్సరాలు అవుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు ప్రభుత్వం మంజూరు చేసిన రోడ్ వెండింగ్ పనులు కాంట్రాక్టర్ నిర్లక్ష్య ధోరణి కారణంగా మధ్యలోనే నిలిచిపోయాయి. పనులు పూర్తికాకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రోడ్లు సరిగా లేకపోవడం వల్ల ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా విద్యార్థులు, వృద్ధులు, రైతులు,తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో బురద, నీటి నిల్వల కారణంగా గ్రామంలో సమస్యలు కూడా పెరుగుతున్నాయి.ప్రభుత్వం నిధులు మంజూరు,చేసినప్పటికీ కాంట్రాక్టర్ పనులను నిర్లక్ష్యంగా వదిలేయడం బాధాకరం. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పనులను త్వరి



తగతిన పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల తరఫున విజ్ఞప్తి చేస్తున్నాము.గ్రామ అభివృద్ధి పనులు ఆలస్యం కాకుండా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాము.ఆర్ తేజ నాయక్, దావూద్ గూడ ఉపసర్పంచ్

# తల్లి ఇద్దరు కూతుర్లకు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు

**- హర్షం వ్యక్తం చేసిన మీటిల్ల గ్రామ ప్రజలు**

**విజేత, ఇబ్రహీంపట్నం :** మేటిల్ల గ్రామానికి చెందిన తల్లి కూతుర్లు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు చేసుకున్నారు. హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన హల్లెల్ మ్యూజిక్ స్కూల్ ఆధ్వర్యంలో 2 ఫిబ్రవరి 2026 తేదీన ఈ



కార్యక్రమంలో 22 దేశాల నుండి 2 వేల మంది కీబోర్డ్ వాయిద్య కారులు గంటపాటు ఆపకుండా కీబోర్డు వాయించారు. ఇందులో 777 మంది గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్ అందుకున్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మేటిల్ల గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ గా పనిచేస్తున్న గుంటి అరుణ, తన ఇద్దరు కూతుర్లు అయినటువంటి గుంటి అభిజ్ఞ రోజ్ (10), గుంటి శ్రీ విజ్ఞ (8) లు శుక్రవారం గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్ అందుకున్నారు. వీరందరికీ వ్యవస్థాపకుడు అగస్టీన్ దండింగి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ విజయంతో గుంటి అరుణ అంగన్వాడీ టీచర్ గా పని చేస్తూ కూడా ఈ ఘనతను సాధించడం పట్ల కుటుంబ సభ్యులతో పాటు కుటుంబానికి, గ్రామంతో పాటు పాఠశాలలలో ఇక్కడ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచారు. వీరు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.

# ప్రసాద్ కుమార్ కు మంత్రి పదవి ఇవ్వాలి

- **ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంత్రి పదవి చేసిన నాయకుడు**
- **కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంగలి రాజు**



**విజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ ఎమ్మెల్యే, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కు మంత్రి పదవిలో చోటు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంగలి రాజు అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంగలి రాజు మీడియాతో మాట్లాడుతూ, గడ్డం ప్రసాద్ కుమార్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మంత్రి పదవిలో కొనసాగిన నాయకుడని కొనియాడారు. రాబోయే మంత్రివర్గ విస్తరణలో గడ్డం ప్రసాద్ కుమార్ కు మంత్రి పదవిలో చోటు కల్పించాలని తెలిపారు. గడ్డం ప్రసాద్ కుమార్ సీనియర్ నాయకుడని, ఆయనకు సముచిత స్థానం కల్పించాల్సిన బాధ్యత పార్టీ అధిష్టానం పై ఉందని అన్నారు. గడ్డం ప్రసాద్ కుమార్ కు మంత్రి పదవి రావాలనే కోరిక వికారాబాద్ నియోజకవర్గ నాయకులకు ఉందని అన్నారు. ఆయనకు మంత్రి పదవి ఇస్తే వికారాబాద్ నియోజకవర్గంలో పాటు, వికారాబాద్ జిల్లా అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉపాధి హామీ కూలీలకు రోజుకు 600 చెల్లించాలి

**- సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్**

**విజేత చేవెళ్ల :** చేవెళ్ల మండల పరిధిలోని కౌకుంట్ల గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న ఉపాధి హామీ కూలీల సమస్యలు తెలుసుకోవడం కోసం



వ్యవసాయ కార్మిక సంఘం చేవెళ్ల మండల నాయకులు రాజు ఆధ్వర్యంలో కౌకుంట్ల గ్రామాన్ని సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పని కల్పిస్తూ రోజుకు 600 చెల్లించాలని డిమాండ్ చేశారు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి విబిజి రాంజీ అని పేరు తీసుకురావడం నూతన ఆన్లైన్ విధానం తీసుకురావడం ఫోటో విధానం తీసుకురావడం వల్ల ఆన్లైన్ సర్వర్ పనిచేయక కూలీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తద్వారా కూలీలు తక్కువ సంఖ్యలో ఉపాధి హామీ పనులకు హాజరవుతున్నారని అన్నారు ఆన్లైన్ విధానం రద్దుచేసి గతంలో మాదిరిగా ఉపాధి హామీ కూలీ పనులు కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల రాజు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు

విజేత
వరంగల్
వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి, జనగాం

# భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలి

**- వెంకటాపురం తాసిల్దార్ కివినతి పత్రం అందజేసిన జి ఎస్ పి ఉభయ రాష్ట్రాల కన్వీనర్ సోంది వీరయ్య. ప్రభుత్వానికి సిపార్సు చేయగలరని మనవి**



విజేత, వెంకటాపురం, నూగురు : శనివారం. వెంకటాపురం ఆదివాసి గూడేలలో జి.ఎస్.పి రాష్ట్ర నేతలు పర్యటించి ఈ సందర్భంగా వెంకటాపురం తాసిల్దారు కు జిఎస్పి రాష్ట్ర కన్వీనర్ సోంది వీరయ్య భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని వెంకటాపురం తాసిల్దారు కు వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా సోది వీరయ్య మాట్లాడుతూ షెడ్యూల్ ఏరియా అయి నా భద్రాచలం కేంద్రంగా ఆదివాసి న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని వందరోజుల దండయాత్రకు సిద్ధమని ఆదివాసీలకు పిలుపునిచ్చారు ఆదివాసీ ఎమ్మెల్యేలు కూడా అసెంబ్లీలో న్యాయ కళాశాల ఏర్పాటు కోసం తీర్మానం చేయవలసిందిగా నని ఆయన ఆదివాసి ఎమ్మెల్యేలను ఈ సందర్భంగా కోరారు న్యాయ కళాశాల రాకపోతే ఆదివాసి జాతికే అవమానమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు తను పోరాట ఫలితంగా భద్రాచలంలో ఆదివాసీలకు ఎస్ఎంఎస్ డిగ్రీ కళాశాల బీఈడీ కళాశాల జీవో నెంబర్ 3 వల్ల ఉమ్మడి రాష్ట్రమైన ఆదిలాబాద్ నుండి శ్రీకాకుళం వరకు 20 వేల వరకు ఉద్యోగులు సాధించిన ఘనత జీఎస్పీ దేనని ఆయన అన్నారు. వందరోజుల దండయాత్రతోని న్యాయ కళాశాలను సాధిస్తామని ఈ న్యాయ పోరాటానికి ఆదివాసి ప్రజాప్రతినిధులు సహకారాలు అందించాలని ఆయన అన్నారు ఏజెన్సీలో అటవీపత్తులను అటవీ పలాసయం. ఇప్ప పూలు ఇప్పగింజలు. తవిసి బంక సహజ తిను బండారాలతో ఆదిమా సమాజాని నిర్మాణానికి స్వేచ్ఛమైన అటవీ ఉత్పత్తులను అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో జిఎస్పీ కార్యదర్శి పూనెం సాయి, పూనెం మునేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ



విజేత, గణపురం : గణపురం మండలం లోని ప్రసిద్ధి గాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు గణపురం మండల కేంద్రానికి చెందిన దుగ్యాల కీర్తన జన్మదిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులు దుగ్యాల అభిరామ్ నర్సింగరావు స్వరూప దంపతులు గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేశారు ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలు అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# అంబటిపల్లి అంగన్వాడి సెంటర్ లో మహిళా వారోత్సవాలు

- **బాల్య వివాహాలతో బతుకు ఆగం**
- **గ్రామ బాలల పరిరక్షణ మహిళల భద్రత రక్షణ చర్యలు**



విజేత,చొప్పదండి : చొప్పదండి – ధర్మారం రాష్ట్ర రహదారిపై మర్లవాడ వద్ద ఉన్న ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ బ్రిడ్జ్ సైడ్ వాల్ (రక్షణ గోడ) కూలిపోయి ప్రమాదకరంగా మారిందని, దానిని యుద్ధప్రాతిపదికన వెంటనే పునరుద్ధరించాలని బిజెవైయం జిల్లా నాయకులు సంగ నరేష్ డిమాండ్ చేశారు.ఈ విషయమై ఆయన శుక్రవారం సంబంధిత అధికారి ఏఈఈ నరేష్‌తో ఫోన్ ద్వారా మాట్లాడి పరిస్థితిని వివరించారు.ఈ సందర్భంగా సంగ నరేష్ మాట్లాడుతూ విజేత పత్రిక లో "ప్రమాదకరంగా మారిన సైడ్ వాల్ కూలిన బ్రిడ్జి"అనే శీర్షిక ద్వారా తెలిపినందుకు ప్రజలం దరికి సమస్య తెలిపారుఅని చొప్పదండి – ధర్మారం ప్రధాన రహదారి గుండా నిత్యం వేలాది వాహనాలు, ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారని. మర్లవాడ వద్ద ఉన్న కెనాల్ బ్రిడ్జ్ సైడ్ వాల్ దెబ్బతినడం వల్ల రాత్రి వేళల్లో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా వాహనాలు కెనాల్‌లోకి దూసుకెళ్లి పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రయాణికుల ప్రాణాలను దృష్టిలో ఉంచుకుని, అధికారులు స్పందించి వెంటనే బ్రిడ్జ్ సైడ్ వాల్ మరమ్మతు పనులను చేపట్టాలని కోరారు. దీనిపై ఏఈ ఈ నరేష్ సానుకూలంగా స్పందిస్తూ,త్వరలోనే పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అని తెలిపారు.

# కార్మికుల హక్కుల సాధనలో సిఐటియు పోరాటాలు చిరస్మరణీయం

- **సిఐటియు మండల కన్వీనర్ పొచమోని కృష్ణ**
- **సిఐటియు 56వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ.**

విజేత, ఇబ్రహీంపట్నం : దేశంలోని కార్మిక, కూలీ వర్గాల హక్కుల పరిరక్షణ కోసం గత 56 సంవత్సరాలుగా నిరంతర పోరాటాలు సాగిస్తున్న సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంచాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సిఐటియు మండల కన్వీనర్ పొచమోని కృష్ణ సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్మికుల ఎనిమిది గంటల పని దినం, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత వంటి అనేక హక్కులు కార్మిక ఉద్యమాల ఫలితంగానే సాధ్యమయ్యాయని తెలిపారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా విధానాలు అమలు చేస్తున్నాయని విమర్శించారు. అసంఘటిత రంగ కార్మికులు, ఉపాధి హామీ కార్మికులు, పారిశుద్ధ్య కార్మికులు, నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిరంతరం పోరాడుతుందని తెలిపారు. కార్మికుల ఐక్యతే వారి బలం అని, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మరింత సంఘటితంగా ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గ విముక్తి, సమాన హక్కులు, సామాజిక న్యాయం సాధన కోసం సిఐటియు తన పోరాట పంథాను కొనసాగిస్తుందని పేర్కొన్నారు. నూతన లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రత్యేక తీర్మానం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కార్మి కుల హక్కులను బలహీన పరిచే ఈ కోడ్ల అమలును అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన కనీస వేతనాల్లో శాస్త్రీయత లోపించిందని విమర్శించారు. పెరిగిన నిత్యావసర ధరలు, జీవన వ్యయం, కార్మిక కుటుంబాల అవసరాలను పరిగణనలోకి తీసుకోకుండా వేతనాలు నిర్ణయించారని ఆరోపించారు. కార్మికులకు గౌరవప్రదమైన జీవనం అందేలా శాస్త్రీయ ప్రమాణాలతో కనీస వేతనాలను పునర్నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలన్నింటిపైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని వారు కోరారు. నూతన లేబర్ కోడ్ల ఉపసంహరణ, శాస్త్రీయ ప్రమాణాలతో కనీస వేతనాల నిర్ణయం, అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రత, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించకపోతే సీఐటీయూ ఆధ్వర్యంలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు భాస్కర్,జగన్,కోశాధికారి రవి,మధ్యాహ్న భోజన పథకం యూనియన్ మండల అధ్యక్షురాలు కల్పన, నాయకులు అలివేలు, అంగన్వాడి యూనియన్ నాయకులు ఐలమ్మ,సుశీల, జి పి కార్మికులు శివ, రాములమ్మ, గాలయ్య, మల్లమ్మ, సిఐటియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహేశ్వరం పోలీస్‌స్టేషన్‌ని సందర్శించిన సీపీ తరుణ్ జోషి





విజేత, మహేశ్వరం : మహేశ్వరం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను ఫ్యూచర్ సిటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ తరుణ్ జోషి శనివారం పోలీస్ స్టేషన్ ని సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఆయన, పోలీస్‌స్టేషన్‌లో నమోదవుతున్న వివిధ కేసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీపీ వెంట ఫ్యూచర్ సిటీ డీసీపీ నారాయణ రెడ్డి, మహేశ్వరం ఎస్‌హెచ్‌వో, సీఐ రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు. స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల స్థితిగతులు, ప్రజలకు అందిస్తున్న సేవలపై సీపీ సమీక్ష నిర్వహించారు. కేసుల దర్యాప్తులో వేగం పెంచి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సకాలంలో స్వీకరించి, వాటిని పారదర్శకంగా పరిష్కరించాలని, పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. నేరాల నియంత్రణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు మరింత కృషి చేయాలని ఆదేశించారు. పోలీస్‌స్టేషన్‌లో నమోదవుతున్న కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించి, దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు న్యాయం చేయడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని సీపీ తరుణ్ జోషి పేర్కొన్నారు. ఈ తనిఖీల సందర్భంగా పోలీస్‌స్టేషన్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచే విధంగా సేవలు అందించాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎస్సైలు ప్రసాద్,రాఘవేందర్, ధనుంజయ్, కానిస్టేబుల్స్ సిబ్బంది పాల్గొన్నారు.





విజేత
కరీంనగర్
కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

# శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

**- ఇతర రాష్ట్రాల కార్మికుల వివరాలు పోలీస్ స్టేషన్లలో తప్పనిసరిగా నమోదు చేయాలి**






విజేత, కరీంనగర్ : కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణే లక్ష్యంగా పోలీస్ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధి నిర్వహణ చేపట్టాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల పనితీరు డిజిటల్ రికార్డుల నిర్వహణ మరియు క్షేత్రస్థాయి భద్రతా చర్యలపై శనివారం ఆయన ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ జారీ చేసిన ముఖ్యమైన ఆదేశాలు నేపాలి మరియు ఇతర రాష్ట్రాల కార్మికుల గుర్తింపు వివరాల నమోదు తప్పనిసరికరీంనగర్ పరిధిలో దాదాపు 1000 మంది వరకు నేపాలీలు వివిధ రంగాలలో పనిచేస్తున్నారని ప్రస్తుతం వారిలో కేవలం 169 మంది వివరాలు మాత్రమే నమోదయ్యాయని సిపి తెలిపారు. ఇతర రాష్ట్రాలు మరియు దేశాల నుండి ఇక్కడికి వచ్చి కూలీలుగా కార్మికులుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరి పూర్తి వివరాలను వారి అధికారిక గుర్తింపు కార్డుల తో సహా సంబంధిత పోలీస్ స్టేషన్లలో రికార్డు చేయాలని ఆదేశించారు. యజమానులు సైతం తమ వద్ద పనిచేసే వలస కార్మికుల వివరాలను పోలీసులకు అందించాలని సూచించారు. సీసీటీఎన్ఎస్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు డేటా అప్‌లోడ్ చేయాలి భవిష్యత్తులో కేసుల పరిశోధన ట్రాకింగ్ మరియు రికార్డుల పరిశీలన అంతా పూర్తిగా సీసీటీఎన్ఎస్ పైనే ఆధారపడి ఉంటుందని సిపి స్పష్టం చేశారు. అందువల్ల పోలీస్ స్టేషన్లలో నమోదయ్యే ప్రతి కేసు యొక్క పూర్తి వివరాలను నిర్ణీత గడువులోగా ఎలాంటి ఆలస్యం లేకుండా ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఇందులో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని హెచ్చరించారు రౌడీ షీటర్లు హిస్టరీ షీటర్లపై కఠిన నిఘాసమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అసాంఘిక శక్తులు రౌడీ షీటర్లు మరియు హిస్టరీ షీటర్ల కదలికలపై స్థానిక పోలీసులు 24 గంటలూ నిరంతర నిఘా ఉంచాలని ఆదేశించారు పాత నేరస్థుల ప్రవర్తనను నిశితంగా గమనిస్తూ నగరంలో ప్రశాంత వాతావరణానికి భంగం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.మాల్ఖానాల సమర్థవంతమైన నిర్వహణపోలీస్ స్టేషన్లలోని మాల్ఖానా (కేసులకు సంబంధించిన స్వాధీనపరుచుకున్న సొత్తు/వస్తువుల గది) నిర్వహణ అత్యంత పారదర్శకంగా క్రమపద్ధతిలో ఉండాలని సిపి స్పష్టం చేశారు. మాల్ఖానాలోని ప్రతి వస్తువు రికార్డులలో స్పష్టంగా నమోదు కావాలని వాటి భద్రత విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో కమిషనరేట్ పరిధిలోని ఏసీపీ సిసిఆర్బీ శ్రీనివాస్ జి, ఇన్స్పెక్టర్ సరిలాల్, కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోనేరుపల్లిలో పౌర హక్కుల దినోత్సవం

- **అంబేద్కర్ విగ్రహ అడ్డంకిపై సంఘం నాయకుడి ఆగ్రహం**
- **పంచాయతీ పాలకులపై చర్యలు తీసుకోవాలిగజ్జెల కృష్ణమురళి**



విజేత, చొప్పదండి : చొప్పదండి మండలం కోనేరుపల్లి గ్రామంలో గురువారం పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వరరావు,ఆర్ఐ రహీం, వీఆర్ఓ వీరేందర్,గ్రామ కార్యదర్శి త్రిదండపాణి శ్రీనివాస్, వార్డు మెంబర్లు గజ్జెల మమత, కనకం వంశిక,ఫీల్డ్ అసిస్టెంట్ గజ్జెల మొగిలయ్య పాల్గొన్నారు. అధికారులు మాట్లాడుతూ ప్రతి పౌరుడు రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు బాధ్యతలను కూడా తెలుసుకోవాలని సూచించారు.అనంతరం తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షుడు గజ్జెల కృష్ణమురళి మాట్లాడుతూ, గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపన విషయంలో బీసీ నాయకులుఅడ్డుపడుతున్నారని ఆరోపించారు.పంచాయతీ ఆవరణలో పెట్టకూడదని,పెడితే ధ్వంసంచేస్తామనిబెదిరిస్తున్నారని తెలిపారు.దళితుల పట్టా భూముల నుండి మురికి కాలువను నిర్మించి దానికి నష్టపరిహారం ఇవ్వకుండా కుల అహంకారంతోవ్యవహరిస్తున్నారని అన్నారు.ఈరోజు జరిగిన పౌర హక్కుల కార్యక్రమానికి బీసీ సర్పంచ్ కాసు వేణుగోపాల్ రాజు,ఉపసర్పంచ్ తిరుపతి, బీసీ వార్డు మెంబర్లు కనకట్ల నరేష్, కనకట్ల చిన్న నరేష్,పోతిరెడ్డి ఫాన్సీ రెడ్డి హాజరు కాలేదని పేర్కొన్నారు. కావాలనే కుల వివక్షతో వ్యవహరిస్తున్న వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, విధుల నుండి తొలగించాలని కృష్ణమురళి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు గజ్జెల లక్ష్మీనారాయణ,మాజీ అధ్యక్షుడు గజ్జెల రాజమల్లయ్య, గజ్జెల రవీందర్,గజ్జెల గోపాల్, కోలాపురి నాగరాజు,గజ్జెల లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలకు జాతీయ స్థాయి కన్సొలేషన్ అవార్డు

**- న్యూఢిల్లీలో అవార్డు అందుకున్న హెచ్ఎం జంగం శ్రీనివాస్**




విజేత, చొప్పదండి : కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల కేంద్రంలోని పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల మరో ప్రతిష్టాత్మకమైన జాతీయ స్థాయి గుర్తింపును సాధించింది. తొఫెయి – స్కూల్ ఛాలెంజ్, టూవార్డ్స్ ఏ తోబాకో ఫ్రీ జనరేషన్ – 2025 పోటీలలో పాఠశాల కన్సొలేషన్ అవార్డును కైవసం చేసుకుంది.పొగాకు రహిత సమాజ నిర్మాణం, యువతలో ఆరోగ్య అవగాహన పెంపొందించడం లక్ష్యంగా నిర్వహించిన ఈ జాతీయ స్థాయి పోటీలో దేశవ్యాప్తంగా అనేక పాఠశాలలు పాల్గొన్నాయి. పాఠశాల విద్యార్థినులు చేపట్టిన అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, పోస్టర్ ప్రదర్శనలు, ప్రతిజ్ఞ కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకుని ఈ పురస్కారానికి ఎంపికయ్యాయి.ఈ కన్సొలేషన్ అవార్డును స్వీకరించేందుకు పాఠశాల తరఫున ప్రధానోపాధ్యాయులు జంగం శ్రీనివాస్,స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ యామ తిరుపతిలు న్యూఢిల్లీలోని నోవాటెల్ హోటల్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా హెచ్ఎం జంగం శ్రీనివాస్ మాట్లాడుతూ,ఈ అవార్డు పాఠశాల విద్యార్థినులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమిష్టి కృషికి లభించిన గుర్తింపని తెలిపారు. "పొగాకు రహిత తరం నిర్మాణం – ఆరోగ్యవంతమైన భారతదేశానికి పునాది" అనే సందేశంతో పాఠశాల తన సామాజిక బాధ్యతను మరింత సమర్థవంతంగా కొనసాగిస్తుందని పేర్కొన్నారు.

# ప్రభుత్వ బడుల్లో అడ్మిషన్లను పెంచండి - కలెక్టర్



విజేత, కరీంనగర్ ప్రతినిధి : ప్రభుత్వ విద్యా సంస్థల్లో అడ్మిషన్లను పెంచే లక్ష్యంతో బడిబాట కార్యక్రమాన్ని జూన్ 20 వరకు సమర్థవంతంగా నిర్వహించాలని కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు పాఠశాలలు హాస్టల్లో మౌలిక సదుపాయాలు మరమ్మత్తులు పూర్తి చేయాలని వర్షాకాలంలో విద్యార్థుల రక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు యూనిఫామ్ పుస్తకాలను సకాలంలో అందించాలని సరకు టెండర్లను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు.

# కరీంనగర్ శ్రీ తిరుమల థియేటర్లో అగ్నిప్రమాదం



విజేత కరీంనగర్ ప్రతినిధి : కరీంనగర్ అంబేద్కర్ స్టేడియం ఎదురుగా ఉన్న శ్రీ తిరుమల థియేటర్లో శుక్రవారం అర్ధరాత్రి ఒంటి గంటకు సంభవించింది ఈ ఘటనలో 200 సీట్లు హాల్ సీలింగ్ స్క్రీన్ సౌండ్ సిస్టం ప్రొజెక్టర్ రూమ్ పూర్తిగా కాలిపోయాయి అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను అదుపులోకి తెచ్చారు ఈ ప్రమాదంలో భారీ ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణ బోర్డు ఏర్పాటు



విజేత కరీంనగర్ : కరీంనగర్ జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో నర్సరీ నుండి పదవ తరగతి వరకు ఫీజుల నియంత్రణ బోర్డులను ఏర్పాటు చేయాలని బీసీ సంఘం అనుబంధ సంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు పాఠశాలల్లో ఫీజుల వివరాలు ఏర్పాటు చేస్తే విద్యార్థుల తల్లిదండ్రులకు అడ్మిషన్ ఫీజు వార్షిక ఫీజులపై స్పష్టత ఉంటుందని చెల్లింపులు సులభం అవుతాయని వారు పేర్కొన్నారు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తుండటంతో మధ్యతరగతి కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయని ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని సూచించారు

# టాటూతో అభిమానాన్ని చాటుకున్న శ్రీధర్ బాబు అనుచరుడు



విజేత కరీంనగర్ ప్రతినిధి : తెలంగాణ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పట్ల తనకు అమితమైన అభిమానాన్ని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామానికి చెందిన అల్లాడి రఘునాథ రావు వినూత్నంగా చాటుకున్నారు మంత్రి పుట్టినరోజు సందర్భంగా తన చేతిపై శ్రీధర్ బాబు ముఖచిత్రాన్ని పచ్చబొట్టుగా వేయించుకున్నారు ఈ చాటు అత్యంత స్పష్టంగా చూడముచ్చటగా ఉందని రఘునాథరావు చాలా ఏళ్లుగా మంత్రి అనుచరుడిగా ఉన్నారని ఈసారి పుట్టినరోజు సందర్భంగా తన ప్రత్యేకతను చాటుకోవాలని ఈ పచ్చబొట్టు వేయించుకున్నారని తెలిపారు ఈ వినూత్న ప్రభుత్వాన్ని చూసి పలువురు నైటిజెన్లు అభిమానిని అభినందిస్తున్నారు.

విజేత
ఖమ్మం
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# ఇంధన ధరల పెంపు ప్రజలపై పెనుభారం..

- పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి
- సత్తుపల్లిలో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన




విజేత, సత్తుపల్లి : పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్‌తో పాటు నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) ఆధ్వర్యంలో సత్తుపల్లిలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు అంబేద్కర్ సెంటర్ నుంచి బోస్ బొమ్మ వరకు ర్యాలీ చేపట్టి, అనంతరం రింగ్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు.

**ధరల పెరుగుదలతో సామాన్యులపై తీవ్ర ప్రభావం**

ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు గంటా శ్రీనివాసరావు, డివిజన్ నాయకులు అమర్లపూడి శరత్, మండల కార్యదర్శి తాటి రాజు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇంధన ధరలను వరుసగా పెంచుతూ ప్రజలపై అదనపు భారాన్ని మోపుతోందని విమర్శించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గుతున్నప్పటికీ దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించకపోవడం ప్రజలకు అన్యాయం చేస్తున్నట్లేనని పేర్కొన్నారు.

**పేద, మధ్యతరగతి కుటుంబాలే ఎక్కువగా నష్టపోతున్నాయి**

ఇంధన ధరల పెరుగుదల ప్రభావంతో నిత్యావసర వస్తువుల ధరలు కూడా అమాంతం పెరిగిపోయాయని, దీనివల్ల పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్య ప్రజల జీవనం రోజురోజుకు భారంగా మారుతోందన్నారు.

**ఎన్నికల హామీలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం**

ఎన్నికల ముందు ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ, ఎన్నికల అనంతరం వరుసగా ఇంధన ధరలను పెంచడం ప్రజలను మోసం చేయడమేనని ఆరోపించారు. పెరిగిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, ప్రజా వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరిక:**

ప్రజల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ఆధ్వర్యంలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కే. ఆదాం , నాగ ప్రసాద్, నెక్కొండ అలివేలు, సున్నం కృష్ణ, సురేష్, వెంకటమ్మ, గంటా నారాయణ, బుల్లెమ్మ, దుర్గ, చెల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయంలో బదిలీలు, పదోన్నతుల సందర్భంగా వీడ్కోలు సభ





విజేత మహేశ్వరం : డిప్యూటీ సీఈవోగా పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న మాజీ ఎంపీడీఓ శైలజారెడ్డి, నూతనంగా మహేశ్వరం ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన ఎన్. శారదమ్మ, బదిలీపై వెళ్తున్న సీనియర్ అసిస్టెంట్ అశోక్, జూనియర్ అసిస్టెంట్ జి. అమృతతో పాటు వివిధ మండలాలకు బదిలీ అయిన పంచాయతీ కార్యదర్శుల సన్మాన కార్యక్రమం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది పదోన్నతి, బదిలీల ద్వారా కొత్త బాధ్యతలు స్వీకరిస్తున్న వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. విధి నిర్వహణలో శైలజారెడ్డి అందించిన సేవలను కొనియాడుతూ పలువురు మాట్లాడారు. నూతన ఎంపీడీఓ శారదమ్మకు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అలాగే బదిలీపై వెళ్తున్న సీనియర్ అసిస్టెంట్ అశోక్, జూనియర్ అసిస్టెంట్ అమృత, పంచాయతీ కార్యదర్శులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. వారు తమ కొత్త స్థానాల్లో కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల భవిష్యత్తుకు భరోసా కావాలి

### - ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

- ఎకరాకు కోటి రూపాయల నష్టపరిహారం డిమాండ్

విజేత మహేశ్వరం : మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలో ఎండోమెంట్ భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం ప్రకటించిన రూ.30 లక్షల నష్టపరిహారం ఏమాత్రం సరిపోదని, రైతులకు నిజమైన న్యాయం చేయాలంటే ఎకరాకు కనీసం రూ.1 కోటి చొప్పున నష్టపరిహారం అందించాలని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు,రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను కలిసి రైతుల తరఫున వినతిపత్రాన్ని సమర్పించిన అనంతరం ఆమె మాట్లాడుతూ, ప్రస్తుతం ఆ ప్రాంతంలో భూముల మార్కెట్ విలువను పరిగణనలోకి తీసుకుంటే ప్రభుత్వం ప్రకటించిన పరిహారం రైతుల భవిష్యత్తుకు ఏమాత్రం భరోసా కల్పించదన్నారు, తరతరాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న రైతులు భూములు కోల్పోతున్న నేపథ్యంలో వారికి సరైన నష్టపరిహారం అందించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు,అదేవిధంగా రావిర్యాల వాక్ బోర్డు భూముల విషయంలో కూడా ఆందోళన వ్యక్తం చేసిన సబితా ఇంద్రారెడ్డి, ఎన్నో సంవత్సరాలుగా పొజిషన్‌లో ఉండి సాగు చేస్తున్న రైతులను పక్కనబెట్టి, కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కోర్టు ఉత్తర్వుల పేరుతో భూములపై హక్కులు సాధించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు, రైతులను బెదిరించి భూములను స్వాధీనం చేసుకునే ప్రయత్నాలపై సమగ్ర విచారణ జరిపి, నిజమైన రైతుల హక్కులను కాపాడాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు,గతంలో ఫార్మాసిటీ కోసం సేకరించిన 14 వేల ఎకరాల భూములకు బదులుగా రైతులకు ఎకరానికి ఒక గుంట చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలని నిర్ణయం తీసుకున్నప్పటికీ, ఇప్పటికీ అనేక మంది రైతులకు పూర్తి స్థాయిలో పొజిషన్ ఇవ్వలేదని ఆమె పేర్కొన్నారు, కొంతమందికి మాత్రమే పొజిషన్ ఇచ్చి మిగిలిన రైతులను నిరీక్షింపజేయడం సరికాదని అర్హులైన ప్రతి రైతుకు వెంటనే ఇళ్ల స్థలాల పొజిషన్ కల్పించాలని డిమాండ్ చేశారు,బేగర్‌కంచ వివిధ గ్రామాల రైతులకు కూడా ఎకరానికి ఒక గుంట చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరిన ఆమె, భూసేకరణ జరుగుతున్న ప్రాంతాల్లో గ్రామాల భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని శ్మశానవాటికలు కమ్యూనిటీ హాల్ , క్రీడా మైదానాలు వంటి ప్రజా అవసరాల కోసం కనీసం 10 నుంచి 20 ఎకరాల భూమిని గ్రామాలకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు,అభివృద్ధి పేరుతో భూములు సేకరిస్తే రైతులకు తగిననష్టపరిహారం ఇళ్ల స్థలాల హక్కులు కల్పించడంతో పాటు గ్రామాల భవిష్యత్ అవసరాలను కూడా ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకోవాలని ఆమె సూచించారు, రైతుల భూములు కోల్పోతే కేవలం పరిహారం ఇవ్వడం సరిపోదు వారి కుటుంబాల భవిష్యత్తుకు భరోసా కల్పించే విధంగా న్యాయం జరగాలి రైతుల హక్కుల పరిరక్షణ కోసం చివరి వరకు పోరాడుతాం అని సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు,ఈ కార్యక్రమంలో కందుకూరు మండలానికి చెందిన నాయకులు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.



## మహేశ్వరం మండల కేంద్రంలో క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటు చెయ్యాలి

### - మంత్రి శ్రీహరి ముదిరాజ్ కి వినతి పత్రం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



విజేత మహేశ్వరం : తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక క్రీడలు యువజన సర్వీసులు మరియు మత్స్య సంస్థ శాఖ మాత్యులు వాకిడి శ్రీహరి ముదిరాజ్,కి మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో క్రికెట్ గ్రౌండ్ నూతన నిర్మాణం చేయవలసిందిగా వినతి పత్రం సమర్పించిన తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు 11 వ వార్డ్ ఇన్చార్జ్ గదగూటి జంగయ్య ముదిరాజ్, మహేశ్వరం గ్రామ 10 వ వార్డు ఇంచార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్, నాయకులు మోత యాదయ్య, గగనం ఆంజనేయులు తదితరులు వినతి పత్రం సమర్పించారు,

## చిక్కుడువాని పల్లిలో పౌరహక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహణ.



విజేత కరీంనగర్ ప్రతినిధి ఇల్లంతకుంట మండలం చిక్కుడు వాని పల్లి గ్రామంలో శనివారం పౌరహక్కుల దినోత్సవం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీ చింతమడక కళ్యాణ్ ఉపసర్పంచి చిక్కుడు సత్తయ్య ఆర్ఐ సంతోష్ హెడ్ కానిస్టేబుల్ రాజేందర్ వరుహక్కుల జిల్లా కన్వీనర్ బాలరాజ్ పంచాయతీ కార్యదర్శి రమేష్ గ్రామ పెద్దలు యువజన సంఘాలు గ్రామ మహిళలు పాలకవర్గం పాల్గొన్నారు ఈ సందర్భంగా పౌరాహక్కుల పరిరక్షణపై చర్చించారు.

## మానకొండూరులో మంత్రి జన్మదిన వేడుకలు

### - కాంగ్రెస్ నాయకుల సందడి




విజేత కరీంనగర్ ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా మానకొండూరు నియోజకవర్గం ఇల్లంతకుంట మండలంలో శనివారం 35 2026 కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో ఘనంగా కేక్ కట్ చేసి మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ప్రసాద్ మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొంపల్లి రాఘవ రెడ్డి అంతగిరి బాల పోచయ్య నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుల వెంకన్న మాజీ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు వినయ్ కుమార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మరియు సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పాల్గొన్నారు.



విజేత
మెదక్
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక మహిళా వారోత్సవాలు భాగంగా



విజేత, సంగారెడ్డి ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా మహిళా సమాఖ్య, ఆద్వర్యం లో స్నేహ(బాలికల )సంఘాల సభ్యులకు మోడల్ పార్లమెంట్ నిర్వహించడం జరిగినది .శాసనపరమైన కార్యకలాపాల యొక్క ఒక విద్యాపరమైన అనుకరణ. ఇందులో పాల్గొనేవారు పార్లమెంట్ సభ్యులుగా, మంత్రులుగా, మరియు సభాపతిగా పాత్రలు పోషించి, విధానాలపై చర్చించడం, బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదించడం, మరియు ప్రజాస్వామ్య ప్రక్రియను ముందుకు నడిపించడం వంటివి.ప్రధాన లక్షణాలుపాత్ర పోషణ: ఇందులో పాల్గొనేవారు నిర్దిష్ట రాజకీయ పాత్రలను పోషిదించారు, దీనివల్ల వారు తమ వ్యక్తిగత నమ్మకాలను తమ పార్టీ లేదా నియోజకవర్గం యొక్క వైఖరితో సమతుల్యం చేసుకోవలసి వస్తుంది.విధానపరమైన ప్రామాణికత: సమావేశాలు ప్రమాణం చేయడం, క్రమశిక్షణా అంశాలను లేవనెత్తడం మరియు "ప్రశ్నోత్తరాల సమయం" నిర్వహించడం వంటి నిజమైన పార్లమెంటరీ నియమాలను ప్రతిబింబిస్తాయి.అవగాహన: చట్టాలు ఎలా తయారవుతాయి, పార్లమెంటులో చర్చలు ఎలా జరుగుతాయనే దానిపై ప్రత్యక్ష అనుభవాన్ని.నైపుణ్యాలు: విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, పబ్లిక్ స్పీకింగ్ (ప్రసంగ నైపుణ్యం), విమర్శనాత్మక ఆలోచన (Critical thinking) పెంపొందుతాయి.ప్రజాస్వామ్య విలువలు: ప్రజాస్వామ్య నిర్ణయాలు, సహనం మరియు చర్చల ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది.తరగతి గది నుండి జాతీయ స్థాయి వరకు విద్యార్థులకు రాజకీయ మరియు పౌర విషయాలపై అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమాలు మాక్ పార్లమెంట్ ఏ విధంగా నిర్వహిస్తారో మరియు విద్యార్థులు దీనిని ఎలా అనుభవిస్తారో నిజమైన పార్లమెంటు సమావేశాలను లేదా చట్టసభల పనితీరును అనుకరించే విధంగా నిర్వహించడంజరిగినది ఈ కార్యక్రమంలో గౌ DRDO.గౌ addl DRDO.విద్య.పోలీసుశాఖ అధికారులు DPMs.APMs సిబ్బంది పాల్గొనారు.

# ఉద్యోగి ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ అనేది సహజం

- **జిల్లా పోలీసు శాఖకు వారు అందించిన సేవలు మరువలేనివి.**
- **పదవీ విరమణ పొందుతున్న ఎస్ఐ అంజిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వీరప్పలను ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్.**





విజేత,సంగారెడ్డి ప్రతినిధి : జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో ఎస్ఐ అంజిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వీరప్పలను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, అంజిరెడ్డి ఎస్ఐ 1989 సంవత్సరంలో పోలీసు శాఖలో కానిస్టేబుల్గా నియామకమై, ఉమ్మడి జిల్లాలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో ధైర్యసాహసాలతో విధులు నిర్వహించారని అన్నారు. జిల్లా క్రైమ్ రికార్డు బ్రాంచ్లో సుదీర్ఘకాలం సేవలందించి, సర్వీస్ మొత్తంలో ఎలాంటి ప్రతికూల రిమార్క్ లేకుండా అంచెలంచెలుగా పదోన్నతులు పొందుతూ సబ్-ఇన్స్పెక్టర్ స్థాయికి ఎదగడం వారి సేవలకు నిదర్శనమని పేర్కొన్నారు.వీరప్ప హెడ్ కానిస్టేబుల్ 1993 సంవత్సరంలో ఆర్మ్డ్ రిజర్వ్ సివిల్ పోలీస్ కానిస్టేబుల్గా పోలీసు శాఖలో చేరి, ఉమ్మడి మెదక్ జిల్లాలో సాధారణ విధులు నిర్వహిస్తూ తనకు కేటాయించిన బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వర్తించారని అన్నారు. సర్వీస్ మొత్తంలో ఎలాంటి ప్రతికూల రిమార్క్ లేకుండా హెడ్ కానిస్టేబుల్గా పదోన్నతి పొందడం వారి నిబద్ధతకు నిదర్శనమని వారి సేవలను కొనియాడారు.అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ, క్రమశిక్షణకు మారుపేరైన పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తూ, సుదీర్ఘ సర్వీసులో ఎలాంటి ప్రతికూల రిమార్క్ లేకుండా అధికారుల మన్ననలు పొందడం అభినందనీయమని అన్నారు.రిటైర్మెంట్ అనంతరం వారికి ఆయురారోగ్యాలు కలిగి, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షిస్తూ, పోలీసు శాఖ తరఫున వారికి మరియు వారి కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, ఆర్ఐ సురేష్, డీసీఆర్బీ ఎస్ఐ కావేరి, పోలీసు సిబ్బంది, పదవీ విరమణ పొందుతున్న అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్య రంగాల అభివృద్ధికి CSR నిధులు

- **సీఎస్ఆర్ నిధులను ప్రజా సంక్షేమానికి సమర్థవంతంగా వినియోగించాలి**
- **CSR నిధుల కేటాయింపు పై సంగారెడ్డి జిల్లా అధికారులు, పరిశ్రమల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి దామోదర రాజనర్సింహ**



విజేత,సంగారెడ్డి ప్రతినిధి : కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధులను ప్రజల అవసరాలకు అనుగుణంగా, పారదర్శకంగా వినియోగించి సామాజిక అభివృద్ధికి దోహదపడే విధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ సమావేశమందిరంలో సంబంధిత శాఖల అధికారులు, వివిధ పరిశ్రమలు, కంపెనీల ప్రతినిధులతో నిర్వహించిన సీఎస్ఆర్ సమీక్ష సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లాకు ఆయా పరిశ్రమల నుండి సి ఎస్ ఆర్ కింద ఎన్ని నిధులు వచ్చాయి,ఎంత ఖర్చు చేశాం, ఈ సంవత్సరం ప్రతిపాదనలు గురించి ఆరా తీశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో విద్య, వైద్యం, తాగునీరు, పారిశుధ్యం, మహిళా సాధికారత, నైపుణ్యాభివృద్ధి, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, వైద్య సంస్థల మౌలిక సదుపాయాల అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులను ప్రాధాన్యతతో కేటాయించాలని సూచించారు.జిల్లాలోని పరిశ్రమలు తమ సామాజిక బాధ్యతలో భాగంగా ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకొని ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం కలిగే అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. జిల్లాలోని ఆయా అవసరాలను గుర్తించి, కార్యాచరణ రూపొందించాలని సూచించారు.ప్రభుత్వ విద్యా సంస్థల్లో వాష్ రూమ్స్ , కాంపౌండ్ వాల్స్ , కిచెన్ షేడ్స్, డైనింగ్ హాల్,డార్మెంటరీ , బెడ్స్, అదనపు క్లాస్రూమ్ల నిర్మాణం, ఫర్నిచర్, తాగునీటి సౌకర్యాలు, పారిశుధ్య వసతుల కల్పనకు సీఎస్ఆర్ నిధులను ప్రాధాన్యతగా వినియోగించాలని మంత్రి తెలిపారు. సీఎస్ఆర్ ప్రతిపాదనల అమలు, పురోగతిపై సంబంధిత అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టి, ప్రతిపాదిత పనులు సకాలంలో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలోని పరిశ్రమలు సామాజిక అభివృద్ధిలో భాగస్వాములై ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు తోడ్పడాలని పిలుపునిచ్చారు.సీఎస్ఆర్ కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై మంత్రి వారికి పలు సూచనలు చేసారు. ప్రజా ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, ఆర్డీవోలు, సంబంధిత శాఖల అధికారులు, పరిశ్రమలు, కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎల్లారం గ్రామంలో ఇందిరా మహిళ సమస్య భవనం ప్రారంభించిన సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి





విజేత, సంగారెడ్డి ప్రతినిధి : శనివారం రోజున ఎల్లారం గ్రాప్రారంభించిన మహిళా సమాఖ్య భవనమును సి డి సి చైర్మన్ గడీల రామ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్లారం గ్రామ సర్పంచ్ చాట్ల మల్లేష్, వార్డు సభ్యులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చాట్ల సిద్దన్న , మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు శ్రీనివాస్ , వెలుగు సిసి శేఖర్, నాయక్, మైపాల్, డ్వాక్రా మహిళా సభ్యులు,నాగులపల్లి సర్పంచ్ శివానంద్ గౌడ్, చందాపూర్ సర్పంచ్ మల్లేశం , మద్దికుంట సర్పంచ్ దేవి సింగ్, కంబాలపల్లి సర్పంచ్ భారతమ్మ బాబు మార్కెట్ కమిటీ డైరెక్టర్ యూసుఫ్, బసవరాజ్, ఎల్లారం గ్రామస్తులు నాగభూషణం స్వామి, మాజీ మల్లయ్య , చాట్ల నరేందర్, భవాని ప్రసాద్, వార్డు మెంబర్లు పట్నం శెట్టి శేఖర్, బేగరి మల్లన్న, కోహిరాంశెట్టి, ఏం బడి అంజన్న మేస్త్రి యాదయ్య, చాకలి రాజు, బోయిని బసవరాజ్, జాయ్ యేసు రత్నం, దావయ్య, పెద్దింటి రామయ్య, పెద్దింటి రవి, పెద్ద సంఖ్యలో మహిళలలు పాల్గొనడం జరిగింది.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్





విజేత, సంగారెడ్డి ప్రతినిధి : మండల 25 మంది లబ్ధిదారులకు 515000 వేల రూపాయలు పట్టణానికి 12 మంది లబ్ధిదారులకు 2,49,000 మొత్తం 37 మంది లబ్ధిదారులకు 764000 రూపాయలు సంబంధించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ తన నివాసంలో సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ లబ్ధిదారులకు అందజేశారు మాట్లాడుతూ నిరుపేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం డబ్బులు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు ఇప్పటివరకు గత పది సంవత్సరాలు నుండి ఎంతో మందికి ప్రభుత్వ సహాయాన్ని ఇప్పించానన్నారు ఇకముందు కూడా నేరుగా నా దగ్గరకు వచ్చి ప్రజలు చెప్పుకోవాలన్నారు ఇట్టి కార్యక్రమంలో పట్టణ మండల అధ్యక్షులు చీల మల్లన్న పెద్ద గొల్ల ఆంజనేయులు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి మండల పార్టీ యువత అధ్యక్షులు నరేష్ గౌడ్ కౌన్సిలర్లు పనికృష్ణ కళింపటేల్ విజయ్ నసీర్ సర్పంచులు తొంట కిష్టయ్య ప్రమోద్ మాజీ ఎంపిటిసి మాధవరెడ్డి మాజీ సర్పంచులు మాణిక్ కరుణాకర్ సంగమేశ్ పెద్ద గొల్ల శ్రీహరి సిద్దన్న చంద్రన్న శేఖర్ రాములు సలావుద్దీన్ కరుణాకర్ మాజీ కౌన్సిలర్లు మోబిన్ సత్యం హమాలి ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు బాబుమియా నాయకులు అక్బర్ హుస్సేన్ నగేష్ మానేయ్య విట్టల్ రెడ్డి శంభు ప్రసాద్ వాదోని శేఖర్ జబ్బర్ మురళి గోపాల్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి రమేష్ సుభాష్ జలీల్ లతీఫ్ తదితర నాయకులు పాల్గొన్నారు

విజేత
నిజామాబాద్
నిజామాబాద్, కామారెడ్డి

# తోర్తి గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం

## - కుల వివక్షకు తావులేకుండా సోదరభావంతో జీవించాలని ప్రజలకు అవగాహన

విజేత, ఏర్గట్ల : ఏర్గట్ల మండలంలోని తోర్తి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, గ్రామ ప్రజా ప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘాల నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ గ్రామంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల పట్ల ఎలాంటి కులపరమైన వివక్ష చూపరాదని సూచించారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిందని, అందరూ పరస్పర గౌరవం, సోదరభా



వంతో కలిసి మెలిసి జీవించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాభివృద్ధికి సామాజిక ఐక్యత ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కౌడ పెద్ద భూమేశ్వర్, ఉపసర్పంచ్ సుమన్ గౌడ్, ఎస్సీ సంక్షేమ సంఘం నాయకులు దోంపాల లింగన్న, మోర్తాడ్ విష్ణు, ఎస్టీ సంక్షేమ సంఘం నాయకులు దురికి మల్కన్న, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మండల రెవెన్యూ పరిశీలకులు సదానంద్, గంగాధర్ (ఏపీఎం–ఐకేపీ), లక్ష్మన్ నాయక్ (ఏఎస్ఐ), గంగా ప్రసాద్ (సీఆర్పీ), ఐకేపీ సీసీ రవికుమార్, భూమన్న (జీపీఓ), అనిల్, పంచాయతీ కార్యదర్శి, రాకేష్ కారోబార్‌తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.పౌర హక్కుల పరిరక్షణ, సామాజిక సమానత్వం, కుల వివక్ష నిర్మూలన లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామ ప్రజల్లో చైతన్యం కలిగించిందని పాల్గొన్న వారు తెలిపారు.

# బంజపల్లిలో అంగన్వాడి బాట కార్యక్రమం చిన్నారులకు యూనిఫామ్‌ల పంపిణీ




విజేత నిజాంసాగర్ ప్రతినిధి : కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం, బంజపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన అంగన్వాడి బాట కార్యక్రమం జరిగింది. బంజపల్లి గ్రామ సర్పంచ్ ఏలే సుగుణమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్వాడి చిన్నారులకు యూనిఫామ్‌లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ ఏలే సుగుణమ్మ మాట్లాడుతూ, చిన్నారుల విద్యాభివృద్ధి, ఆరోగ్యం మరియు సమగ్ర వికాసానికి అంగన్వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి అర్హులైన లబ్ధిదారులకు చేరవేయడంలో అంగన్వాడి సిబ్బంది చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారుకార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ రాజేశ్వరి అంగన్వాడి టీచర్లు అనిత, విజయలక్ష్మి తదితరులు పాల్గొని చిన్నారులకు యూనిఫామ్‌లను అందజేశారు. గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు కార్యక్రమాన్ని అభినందించారు

# వారం వ్యవధిలో 138 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

## - 11,10,000 జరిమానా విధించిన కోర్టు




విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గడిచిన వారం రోజుల వ్యవధిలో 138 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు అయినట్టు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పి.ఎస్ లలో గడిచిన వారంలో డ్రంకన్ డ్రైవ్ లో పట్టు బడిన వారిని నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ కోర్టులలో హాజరు పరచగా ఇందులో 9 మందికి వారం రోజుల పాటు జైలు శిక్ష విధించడం జరిగిందని, మిగిలిన వారికీ రూ. 11,10,000 జరిమానా విధించారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాహనాదారులు వాహనానికి సంబంధించినటువంటి పత్రములు తమ వద్ద ఉంచుకోగలరని తెలిపారు. డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన వారి లైసెన్స్ 6 నెలల పాటు సస్పెండ్ చేయబడుతుందని, మైనర్లు తాగి వాహనం నడిపి పోలీస్ వారికి దొరికినట్లైతే మైనర్, వెహికల్ ఓనర్ పైన ఛార్జ్ షీట్ నమోదు చేయబడుతుందని, అలాగే జైలు శిక్ష విధించే అవకాశం కూడా ఉంటుందని హెచ్చరించారు.

# నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి

- జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి
- మహిళా వారోత్సవాలలో భాగంగా కలెక్టరేట్ లో మాక్ పార్లమెంట్ నిర్వహణ



విజేత, నిజామాబాద్ ప్రతినిధి : విద్యార్థి దశ నుండే బాలికలు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి సూచించారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మహిళా వారోత్సవాలను పురస్కరించుకుని కలెక్టరేట్‌లో శనివారం కిశోర బాలికలతో మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేయగా, అదనపు డీసీపీ శుభం నగ్రాలే, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు చెందిన బాలికలు స్పీకర్, డిప్యూటి స్పీకర్, ముఖ్యమంత్రి, మంత్రులు, శాసన సభ్యులు, ప్రతిపక్ష సభ్యుల పాత్రలను పోషిస్తూ సభా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం ద్వారా చట్ట సభలలో జరిగే సమావేశాల తీరును కళ్ళకు కట్టినట్లు ఆవిష్కరింపజేశారు. మహిళా సాధికారత, బాలికల విద్య, ఆరోగ్యం, భద్రత, ఉపాధి అవకాశాలు, సమాజ అభివృద్ధి తదితర అంశాలపై ఎమ్మెల్యేలుగా వ్యవహరించిన వారు ప్రశ్నలను లేవనెత్తగా, సంబంధిత శాఖల మంత్రుల పాత్రను పోషించిన బాలికలు సమాధానాలు తెలుపుతూ మహిళలు, బాలికల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. దాదాపు రెండు గంటలకు పైగా మాక్ పార్లమెంట్ సెషన్ అద్యంతం ఎంతో ఆసక్తిగా కొనసాగింది. చట్ట సభలకు ప్రాతినిధ్యం వహించే ప్రజాప్రతినిధుల పాత్రలో బాలికలు ఎంతో చక్కగా ఇమిడిపోయి రాణించడం పట్ల కలెక్టర్ వారిని అభినందిస్తూ తన తరపున పలువురికి ప్రత్యేక బహుమతులు అందించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన కల్పించడం, సముచిత నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని, తాము ఆశించిన దానికంటే ఎంతో ఉత్తమంగా బాలికలు రాణించి మాక్ పార్లమెంట్ ను విజయవంతం చేశారని ప్రశంసించారు. బాలికలు అన్ని రంగాల్లో రాణిస్తూ, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రజాస్వామ్య పరిణతిని ప్రదర్శిస్తూ, సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ, నైతిక విలువలు, క్రమశిక్షణ పెంపొందించుకో





వాలని హితవు పలికారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తూ అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని, ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకుని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని సరైన రీతిలో వినియోగించుకోవాలని, స్మార్ట్ ఫోన్లలో అనవసర విషయాలకు సమయం వృధా చేయకూడదని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆరోగ్యాల పరిరక్షణ కోసం తప్పనిసరిగా పౌష్టిక ఆహారం తీసుకోవాలని అన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే నిస్సంకోచంగా అధికారుల దృష్టికి తేవాలని, భద్రతా పరమైన సమస్యలు ఎదురైనప్పుడు భరోసా కేంద్రాన్ని సంప్రదించవచ్చని సూచించారు. కాగా, తల్లిదండ్రులు పిల్లలను సమ దృష్టితో పెంచాలని, బాలికల పట్ల వివక్షను ప్రదర్శించకూడదని, వారు ఉన్నత శిఖరాలను అధిరోహించేలా ప్రోత్సహించాలని హితవు పలికారు. బాలికల విద్యకు తల్లిదండ్రులు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల కేరళంలో అక్షరాస్యత 90 శాతానికి పైగా ఉందని, అదే స్ఫూర్తితో తెలంగాణాలో కూడా అక్షరాస్యతను గణనీయంగా వృద్ధి చెందేలా ప్రతి ఒక్కరు తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో తాము గమనించిన పలు సమస్యలు, ఇబ్బందుల గురించి బాలికలు ప్రస్తావించగా, వాటి పరిష్కారానికి జిల్లా యంత్రాంగం తరపున తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో డీ.ఆర్.డీ.ఓ సాయన్న, డీ.ఈ.ఓ అశోక్, డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ రాజశ్రీ, జిలా సంక్షేమ అధికారిణి పద్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయి నుంచే కాంగ్రెస్ బలోపేతం

## - బీఎల్ఏ సభ్యులతో నిజాంసాగర్‌లో కీలక సమావేశం



విజేత, నిజామాబాద్ ప్రతినిధి : కామారెడ్డి జిల్లా నిజాంసాగర్,మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రజా పండరి ఆధ్వర్యంలో బూత్ లెవల్ ఏజెంట్లు బి ఎల్ ఏ సభ్యులతో ముఖ్య సమావేశం నిర్వహించారు. పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని, బూత్ కమిటీలను సమర్థవంతంగా నిర్వహించడం, ఓటర్ల వివరాల పరిశీలన, కొత్త సభ్యత్వ నమోదు, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. మండలంలోని ప్రతి బూత్‌లో కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టం చేయాలని, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. బీఎల్‌ఏ సభ్యులు తమ అభిప్రాయాలు, సూచనలను వెల్లడించగా, పార్టీ బలోపేతానికి అవసరమైన మార్గదర్శకాలను అందించారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు, బీఎల్‌ఏ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# పేకాట స్థావరంపై చీతా ఫోర్స్ మెరుపు దాడి

- 9 మంది పేకాట రాయుళ్లు పట్టివేత
- 4 వాహనాలు, 10 మొబైల్ ఫోన్లు, నగదు స్వాధీనం



విజేత, నిజామాబాద్ ప్రతినిధి ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మంతెన గ్రామంలో చీతా ఫోర్స్ సిబ్బంది శనివారం మెరుపు దాడి నిర్వహించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఆదేశాల మేరకు, సీసీఎస్ ఏసీపీ మస్తాన్ అలీ ఆధ్వర్యంలో విశ్వసనీయ సమాచారం మేరకు మంతెన గ్రామంలోని గురుడు కాపు సంఘం భవనంలో కొందరు వ్యక్తులు అక్రమంగా పేకాట నిర్వహిస్తున్నట్లు తెలుసుకున్న చీతా ఫోర్స్ బృందం వెంటనే అక్కడికి చేరుకొని ఆకస్మికంగా తనిఖీలు చేపట్టింది. పోలీసులు దాడి నిర్వహించిన సమయంలో పలువురు వ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుబడ్డారు. ఈ దాడిలో మొత్తం 9 మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 10 మొబైల్ ఫోన్లు, 3 కార్లు, 1 మోటార్ సైకిల్, రూ.4,880 నగదును స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న నగదు, వాహనాలు, మొబైల్ ఫోన్లు, పేకాట రాయుళ్లను తదుపరి విచారణ, చట్టపరమైన చర్యల నిమిత్తం ఆర్మూర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోకు అప్పగించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ పేకాట, జూదం వంటి అక్రమ కార్యకలాపాలు కుటుంబాలను ఆర్థికంగా దెబ్బతీయడంతో పాటు సామాజిక శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తాయని పేర్కొన్నారు. ఇటువంటి కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేందుకు నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక నిఘా కొనసాగుతోందని తెలిపారు. అక్రమ పేకాట, జూదం, మద్యం, మాదకద్రవ్యాలు మరియు ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు తమ ప్రాంతాల్లో ఇలాంటి కార్యకలాపాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించి శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు.

# పంచాయతి కార్యదర్శి సేవలు మరువలేనివి

**- గ్రామ సర్పంచ్ ఆలేటి కవిత లోలాకర్ రెడ్డి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి**




విజేత గజ్వేల్ : జగదేవపూర్ మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామ పంచాయతీ లో పని చేసిన కార్యదర్శి బదిలీ పై వెళ్లడం తో శనివారం గ్రామ సర్పంచ్ ఆలేటి కవిత లోలాకర్ రెడ్డి , మాజీ పిఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి ఆధ్వర్యంలో వీడుకోలు సమావేశం ఏర్పాటు చేశారు,బదిలీ పై వెళుతున్న కార్యదర్శి ప్రశాంత్ ను గ్రామ పంచాయతీ లో గ్రామ సర్పంచ్ ఆలేటి కవిత లోలాకర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి,ఉప సర్పంచ్ యాదగిరి ప్రజాప్రతినిధులు గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించి భావోద్వేగంతో వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆలేటి కవిత లోలాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ కార్యదర్శి ప్రశాంత్ గ్రామాభివృద్ధికి అందించిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని వారి మార్గదర్శనం నిరంతర శ్రమ మరువలేనివని విధి నిర్వహణలో బాధ్యతగా పనిచేశారని కొనియాడారు. అనంతరం పిఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో ప్రజా సంక్షేమంలో పంచాయతీ సెక్రటరీ ప్రశాంత్ పాత్ర ఎంతో కీలకమైనది. పారిశుధ్యం, పన్నుల వసూలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేర్చడం, మరియు గ్రామ పాలన సజావుగా సాగేలా చూడడంలో వారు అందించే సేవలు మరువలేనివి అన్నారు.భవిష్యత్తులోనూ వారు మరింత ఉన్నంత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు,వార్డు సభ్యులు,ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను అరిగోస పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

**- బిఆర్ఎస్ పార్టీ నాయకులు మధుసూదన్ రెడ్డి**



విజేత గజ్వేల్ : రైతులను రాష్ట్ర ప్రభుత్వం అరిగోస పెడుతుందని మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశం లో ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి ఎండనక వాననక కష్టపడుతున్న రైతులు పండించిన పంట కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేయక కండ్ల ముందు నాశనమవుతుండటంతో రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు అని అన్నారు.కొనుగోలు కేంద్రాకు తెచ్చిన ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రోజుల తరబడి ఉండడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. నెలల తరబడి ధాన్యాన్ని తరలించకపోవడం సిగ్గుచేటని వాపోయారు.చేతికి అందిన పంట కొనే నాథుడు లేక రైతులు అరిగోస ఎల్లభోస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై మండిపడ్డారు,రైతులం అని గర్వంగా చెప్పుకునే రోజులు కాలగర్భంలో కలిసిపోయా యన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి రైతుల పాలిట శాపంగా మారారన్నారు. రైతుల పొలాలను పారించడానికి 3 గంటల కరెంటు సరిపోతుందని చెప్పడం కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి వక్రబుద్ధికి నిదర్శనం అన్నారు.గత నాలుగు నెలల నుండి రైతులు చనిపోతావున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భీమా ప్రీమియం కట్టకపోవడం వలన చనిపోయిన రైతులకు రైతు బీమా 5 లక్షలు ఇవ్వలేని అసమర్ధ దద్దమ్మ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మని మండిపడ్డారు.రైతు రుణమాఫీని అటకెక్కించారని, రైతుబంధును బందు చేశారని, పంట బోనస్ ను బోగస్ చేశారని, ఎరువులను సరఫరా చేయడంలో ఫెయిల్ అయ్యారని, పంటలను కొనుగోలు చేయకుండా రైతుల ప్రాణాలు తీస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొద్దు నిద్రను వీడి, రైతు డిస్కామ్ ను రద్దుచేసి, రైతుల మోటార్లకు మీటర్లను బిగించకుండా రైతులకు గతంలోని కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన 24 గంటల కరెంటును యధావిధిగా కొనసాగించి రైతుల పంటలను చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

# పౌరహక్కుల పర్యవేక్షణకు కృషి చెయ్యాలి

విజేత గజ్వేల్ : పౌరహక్కుల పర్యవేక్షణ లో ప్రతి పౌరుడు బాధ్యత యుతంగా వ్యవహరించాలని మర్కూక్ ఎస్ ఐ దామోదర్ అన్నారు.మండలంలోని కాశిరెడ్డి పల్లి లో సర్పంచ్ భాస్కర్ అధ్యక్షతన శనివారం పౌరహక్కుల దినోత్సవన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో కుల మతాలకు అతితంగా కలిసిమెలిసి ఉండాలని అన్నారు.గ్రామంలో బాల్య వివాహాలు బడి ఈడు పిల్లలను వెట్టిచాకిరీ చేయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవున్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ హెచ్ వో,బాలయ్య, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# మాజీ భారత క్రికెట్ జట్టు కెప్టెన్ మొహమ్మద్ అజరుద్దీన్ మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావు





విజేత నిజాంసాగర్ ప్రతినిధి : హైదరాబాదులో మాజీ భారత క్రికెట్ కెప్టెన్ మహమ్మద్ అజారుద్దీన్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు మంత్రి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ప్రజల సేవలో మరింత విజయవంతంగా ముందుకు సాగుతూ, ఉన్నత పదవుల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.అనంతరం జుక్కల్ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై మంత్రి తో చర్చించారు. ముఖ్యంగా మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని నియోజకవర్గంలోని మైనారిటీ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. అలాగే మైనారిటీ విద్యార్థులకు స్కూల్ స్థాయి నుండి పీజీ వరకు నాణ్యమైన విద్య అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రతి పేద విద్యార్థికి ఉన్నత విద్య అందాలనే లక్ష్యంతో ప్రభుత్వం మరింత సహకారం అందించాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

విజేత
ఆదిలాబాద్
ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్,
కొమురంభీం ఆసిఫాబాద్

# ఈవీఎం గోదాం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



విజేత మామడ : కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని సాధారణ తనిఖీల్లో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల పనితీరు పరిశీలించారు. పోలీసు సిబ్బంది నిరంతరం సీసీ కెమెరాలు పర్యవేక్షణతో మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. సిబ్బంది పటిష్ట అగ్నిమాపక వ్యవస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ తనిఖీలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అధికారులు రాజశ్రీ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్బీఓ హఠాన్మరణం

విజేతమామడ : మండల రేంజ్ పరిధిలోని నర్సాపూర్ (డబ్ల్యూ) వద్ద ఉన్న చెక్ పోస్ట్ లో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తిస్తున్న యాదగిరి (54) శుక్రవారం రాత్రి అకస్మాత్తుగా మరణించాడు. శనివారం రోజున ఆయన స్వస్థలమైన నిజామాబాద్ జిల్లా కిసాన్ నగర్ లో జరిగాయి. జిల్లా అటవీ అధికారి సుశాంత్ సుఖ్దేవ్ బోబడే అంత్యక్రియలకు హాజరై డిపార్ట్మెంట్ తరపు నుంచి 30000 సాయం చేసి కుటుంబసభ్యులను ఓదార్చి సానుభూతి తెలిపారు.



# ఉపాధి హామీ పనులను పర్యవేక్షించిన ఎంపీడీవో విక్రమ్



విజేత గజ్వేల్ : సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పనులను ఎంపీడీవో విక్రమ్ మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు గ్రామ స్థానిక సర్పంచ్ తుమ్మల కనకయ్య తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూగ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులు పెదకుటుంబాలకు ఆర్థిక భరోసా గా నిలుస్తున్నాయి అని తెలిపారు. వేసవికాలంలో ఎండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో కూలీలు ఇబ్బంది పడకుండా పనుల ప్రదేశాలలో త్రాగు నీరు నీడ ప్రథమ చికిత్స వంటి అవసరమైన సౌకర్యాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ పనులకు మరింత మంది కూలీలను ఆకర్షించి పనుల్లో వేగం పెంచాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను ఉపాధి హామీ పథకాన్ని గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని కూలీలకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమం లో టెక్నికల్ అసిస్టెంట్స్ పంచాయతీ కార్యదర్శి నవ్య మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విజేత
నల్గొండ
నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

## ధాన్యం కొనుగోలు చేయాలని బిజెపి ఆధ్వర్యంలో నిరసన



విజేత, తుర్కపల్లి : తుర్కపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు చేయాలని నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ గత 20 రోజులుగా రైతులు ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పోసి ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అంతర్జాతీయ పరిస్థితులు యుద్ధాల ప్రభావంతో పెట్రోల్ ,డీజిల్ ధరలు పెరిగిన విషయం ప్రజలకు తెలుసు నని అన్నారు. బిజెపి పాలిత ప్రాంతాల్లో ఇంధన ధరలను పరిశీలించి తెలంగాణ ప్రభుత్వం కూడా చిత్తశుద్ధితో వ్యవహరించి వ్యాట్ తగ్గించి రాష్ట్ర ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించి ప్రజా సమస్యలను పరిష్కారానికి కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వం పైన చేస్తున్న అసత్య ప్రచారాన్ని మానుకోవాలని అన్నారు. కేవలం ప్రచార కార్యక్రమాలు, రీల్స్ రాజకీయాలు మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్ ,రాష్ట్ర మైనారిటీ మోర్చా కార్యవర్గ సభ్యుడు చాంద్ పాషా, జిల్లా మీడియా కో కన్వీనర్ బానోతు శంకర్ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్ ,జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బొల్లు నరసింహ యాదవ్ ,జిల్లా యువ మోర్చా కార్యదర్శి మేకల పాండు యాదవ్ ,గుండె బోయిన మల్లేశం, చిలుకూరి రమేష్ పాల్గొన్నారు

## తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్వర్యంలో పల్లెల్లో పల్లన జెండా పండుగ

**- దేవరకొండ అసెంబ్లీ ఇన్చార్జి నేనావత్ శివనాయక్**



విజేత, దేవరకొండ : తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న పల్లె పల్లెన జెండా  పండుగ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం లో జెండా గద్దె నిర్మాణ పరిమిషన్ కోసం నల్లగొండ జిల్లా ఇంచార్జి విక్రాంత్ రెడ్డి, నల్లగొండ అబ్జార్వర్ దేవేందర్ రెడ్డి సమక్షంలో దేవరకొండ అసెంబ్లీ ఇంచార్జి నేనావత్ శివ నాయక్ స్థానిక మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దేవరకొండ అసెంబ్లీ ఇంచార్జి నేనావత్ శివ నాయక్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు అక్షించిన స్వరాష్టం అన్ని విధాలా అభివృద్ధి దిశగా, పేదవాడి తలరాత మార్చే దిశగా, బడుగు బలహీన వర్గాలకు ఆసరాగా నిలిచే కార్యక్రమలు చేపట్టి రాష్టంలో టీఆర్ఎస్ ని అధికారంలోకి తీసుకచ్చే బాధ్యత ఎంతఐనా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ అసెంబ్లీ అబ్జార్వర్ పల్లె నిషా  ముఖ్యనాయకులు పార్టీ సీనియర్ నాయకులు మల్లయ్య .పున్ని బాయ్,మహిళల నాయకురాల్లు పద్మ, భాగ్య, సురేష్ నాయక్, అనిల్ కుమార్, ప్రశాంత్, నరేష్, రవి, సంపత్ తదిర టీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## సైకిల్ యాత్రతో నిరసన.. రైతు సమస్యలపై ప్రభుత్వ విప్ దృష్టి



విజేత: తుర్కపల్లి : తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి, వెంకటాపురం, తుర్కపల్లి గ్రామాల్లో పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు నిరసనగా యాదగిరి గుట్ట నుంచి తుర్కపల్లి వరకు సైకిల్ యాత్ర నిర్వహించినట్లు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. ప్రజలపై పెరుగుతున్న ఇంధన భారాన్ని తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఈ యాత్ర చేపట్టినట్లు చెప్పారు.యాత్రలో భాగంగా తుర్కపల్లి మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, ధాన్యం నిల్వలు అధికంగా ఉండటం, లారీల కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని పరిశీలించారు. జూన్ 2లోగా ధాన్యం తరలింపును పూర్తి చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.వెంకటాపురం సమీపంలోని మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీలపై మంత్రి సీతక్కతో మాట్లాడి తక్షణ మరమ్మతులు చేపట్టాలని కోరినట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోటర్ పంప్ సెట్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్



విజేత, తుర్కపల్లి : తుర్కపల్లి మండలం మల్కాపురం గ్రామంలో పోచమ్మ గుడి వద్ద గల బోరు కు బిగించిన మోటర్ పంప్ సెట్ ను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాలా భాస్కర్ రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి పలుగుల శ్రీనివాస్, సర్పంచ్ సోన్నాయిల రఘు, ఉపసర్పంచ్ ఆకుల బాలయ్య, వార్డు సభ్యులు పిడుగు కావ్య కరుణాకర్, తోడేటి సత్యనారాయణ, తిరుమని నరేష్, సొల్లేటి రాజు, గ్రామస్తులు గోనె మధు, తోడేటి శ్రీరాములు, ఆనందచారి, పిడుగు శ్రీను, పిడుగు కిష్టయ్య, వెంకటేష్ ,మేకల సుధాకర్  పాల్గొన్నారు

## మహిళల సమస్యల పరిష్కారానికి ముందడుగు జెండర్ రిసోర్స్ సెంటర్

**- డిఆర్డిఓ పిడి శేఖర్ రెడ్డి**

- **9 మంది పేకాట రాయుళ్లు పట్టివేత**
- **4 వాహనాలు, 10 మొబైల్ ఫోన్లు, నగదు స్వాధీనం**



విజేత, దేవరకొండ : మహిళల సాధికారికతకు కృషి చేయడమే కాకుండా వారికి ఏ సమస్య వచ్చినా అండగా నిలిచేందుకు ప్రభుత్వం జెండర్ రిసోర్స్ సెంటర్లను చేపడుతుందని డిఆర్ డిఓ పిడి శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రజా పాలన ప్రగతి నివేదిక సందర్భంగా డిఆర్డిఏ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కుటుంబ సలహా కేంద్రం జెండర్ రిసోర్స్ సెంటర్ ను దేవరకొండ పట్టణంలో మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో శనివారం ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలు, సమాజంలో చోటు చేసుకుంటున్న పలు ఘటనాలతో అతివలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కలత చెందడం మినహా ఎవరికి చెప్పుకోలేక వారిలో వారే కుమిలిపోయి మానసికంగా కుంగి పోతున్నారని తెలిపారు. ఇలాంటి వారందరికీ జెండర్ రిసోర్స్ సెంటర్ ఎంతో ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. సమాజంలోని స్త్రీలు ఎవరైనా సరే ఈ కేంద్రాన్ని ఆశ్రయించి సాయం పొందవచ్చునని అన్నారు. అన్యాయానికి గురైన వారికి కౌన్సిలింగ్ ఇచ్చి సమస్యకు పరిష్కారం లభించే విధంగా సహకారం అందిస్తారని వివరించారు. కుటుంబ సమస్యలు, మహిళల హక్కులు, లింగ వివక్ష, గృహహింస, ఆరోగ్యం, పోషకాహారం పై ఉచితంగా న్యాయ, మానసిక సలహాలు అందించడమే ఈ కేంద్రం ముఖ్య ఉద్దేశమని తెలిపారు, బాధితులు నేరుగా వచ్చి సేవలు పొందవచ్చునని సూచించారు. అలాగే 72 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా మంజూరైన చెక్కును అందజేశారు. అనంతరం జెండర్ కమిటీ సభ్యులను, మండల సమాఖ్య ఓబీలను, వివో ఏ లను సన్మానించారు. అంతకు ముందు స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి కోదాడ జడ్చర్ల జాతీయ రహదారి వరకు ర్యాలీ నిర్వహించారు.

## పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ



విజేత, దేవరకొండ : దేవరకొండ పురపాలక సంఘం నందు మునిసిపల్ చైర్మన్ పున్న శైలజ చేతుల మీదుగా ఇందిరమ్మ చీరల పంపిణీ చేయడం జరిగింది మొదట పట్టణ పరిధి లోని మెప్మా మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులకు ఇట్టి చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని అనంతరం ఫుడ్ సెక్యూరిటీ కార్డు కలిగిన 18 సం. లు నిండిన మహిళలకు అందజేయడం జరుగుతుంది అని అన్నారు. జూన్ 2 వరకు పట్టణంలోని 20 వార్డులలో కౌంటర్లు ఏర్పాటు చేసి మెప్మా రిసోర్స్ పర్సన్లు వార్డు కు కేటాయించిన అధికారుల ద్వారా పంపిణీ చేయబడునని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ రామదుర్గా రెడ్డి, వైస్ చైర్మన్ జువేరియా తబస్సుమ్, వార్డు కౌన్సిలర్లు చంద్రకళ, మాధవి, సావిత్రి, సుమలత, పద్మ, అంకులమ్మ, శ్రీకన్య, భవాని, యూనుస్, అజయ్ చంద్ర, సాయిచంద్ర గౌడ్, రూప్ల నాయక్, నవీద్, మెప్మా టి ఎం సి జగమంతు, ఆర్.పి.లు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పాలనలో పేదింటి ఆడబిడ్డలకు అండగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్

**- నిజాంసాగర్‌లో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మరియు డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ చేతుల మీదుగా చెక్కుల పంపిణీ**




విజేత నిజాంసాగర్ ప్రతినిధి : కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈరోజు కళ్యాణ లక్ష్మి  షాదీ ముబారక్ పథకాల చెక్కుల పంపిణీ కార్యక్రమం  నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మరియు కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుత కాంగ్రెస్ ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల లబ్ధి చేరేలా కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రజా పండరి  మండలంలోని సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం

- **జిల్లా ఎస్పీ మహేష్**








విజేత, ముస్తాబాద్ : ముస్తాబాద్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ మహేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన 100 సీసీ కెమెరాలను ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ మాట్లాడుతూ నేరాల నియంత్రణ, కేసుల చేదన, నిందితుల గుర్తింపు మరియు శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు పాత్ర కీలకమన్నారు. స్వచ్ఛందంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చి సురక్షిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు అయిన ప్రజలు వ్యాపారవేత్తలు,ప్రజా ప్రతినిధులు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్ర చారి, సీఐ నాగేశ్వర రావు, ఎస్సై గణేష్, ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, మొర్రాపూర్ గ్రామ సర్పంచ్ రాజు, ఉప సర్పంచ్ రవి, వివిధ గ్రామాల సర్పంచ్, ఉపసర్పంచ్ లు, గోవర్ధన్, భాను చందర్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 10 మహిళా సంఘాలకు రూ.1.10 కోట్ల బ్యాంకు లింకేజీ చెక్కు అందచేత




విజేత, చొప్పదండి : చొప్పదండి పురపాలక సంఘం లో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ స్వరూప రాణి ముఖ్య అతిథిగా, మున్సిపల్ కమిషనర్ నాగరాజు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానసఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కార్యాలయం వేదికగా మెప్మా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా 10 మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ఋణాలు ఒక కోటి పది లక్షల చెక్కు, పీఎం ఎఫ్ఎంఈ ప్రొసీడింగు అందజేశారు. పట్టణంలోని ఉత్తమ స్వయం సహాయక మహిళా సంఘాలను, ఉత్తమ ఏరియా లెవల్ ఫెడరేషన్లను,ఉత్తమ టౌన్ లెవల్ ఫెడరేషన్ ను గుర్తించి వారిని సన్మానించారు.అనంతరం ఉత్తమ ఓబీ లకు ఉత్తమ ఆర్ పి లకు సన్మానం చేశారు బర్తన్ బ్యాంకును ప్రారంభించారు. వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస మాట్లాడుతూ పట్టణంలో ఉన్నటువంటి మహిళలు స్వయం ఉపాధి పొందుతూ ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలనువినియోగించుకోవాలని తెలియజేశారు.మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ స్వరూప రాణి మాట్లాడుతూ సంఘాలు సక్రమమైన సమావేశాలు పొదుపు నిర్వహించుకోవడం వలనసంఘాల్లో ఉన్నటువంటి మహిళలు వివిధ రంగాల్లో నైపుణ్యాన్ని ఏర్పరుచుకొని, తద్వారా ఆర్థికంగా ఎదుగుదలకు చిన్న చిన్న వ్యాపారం నుండి మొదలు పెద్ద వ్యాపారాల వరకు అభివృద్ధి చెందుటకు బ్యాంకులో లోన్లు సక్రమంగా చెల్లించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ముద్దం రాజేశ్వరి,కొత్త సుమలత, వద్లూరి అనూష, మెప్మా డి ఎంసీ శ్రీవాణి, టీఎంసీ అనిత,మెప్మాఆర్పీలుమున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తంగళ్ళపల్లి–ఇల్లంతకుంట పీఎంజి స్ వై రహదారి పనులను పునఃప్రారంభించాలి

**- ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణకు కాంగ్రెస్ నాయకుల వినతి**



విజేత ఇల్లంతకుంట : హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ నివాసంలో వెల్జీపూరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి, తంగళ్ళపల్లి నుండి ఇల్లంతకుంట వరకు పీఎంజి స్ వై పథకం కింద రోడ్డు విస్తరణ ఆమోదం పొందినప్పటికీ, వెల్జీపూరం నుండి రహీంఖాన్ పేట వరకు పాత రోడ్డు పూర్తిగా దెబ్బ తినడంతో, మళ్లీ అధికారులు అంచనాలు సవరించి అనుమతుల కోసం తిరిగి పంపారు, కానీ 2022 సంవత్సరం నుండి అనుమతులు రాకపోవడంతో మధ్యలో నిలిచిపోయిన రహదారి పనులను తిరిగి ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని విన్నవించారు.తంగళ్ళపల్లి–ఇల్లంతకుంట రహదారి ప్రాంత ప్రజలకు ఎంతో కీలకమైనదని, ఈ రహదారి నిర్మాణం పూర్తయితే రవాణా సౌకర్యాలు మెరుగుపడి ప్రజలకు గణనీయమైన ప్రయోజనం కలుగుతుందని నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ, ఈ విషయాన్ని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క దృష్టికి తీసుకువెళ్లి, రహదారి పనులు పునఃప్రారంభం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, వెల్జీపూరం గ్రామ సర్పంచ్ నాయిని నవీన్ కుమార్, మాజీ సర్పంచ్ గుండా వెంకన్న, ఏఎంసి డైరెక్టర్ కంకణాల రాంప్రసాద్, వార్డు సభ్యులు బొజ్జ శ్రీనివాస్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి గండికోట సురేష్, సీనియర్ నాయకులు చిలువేరు స్వామి రెడ్డి, సోమిరెడ్డి అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు




విజేత ఇల్లంతకుంట : తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం మంత్రి శ్రీధర్ బాబు నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఐటీ, పరిశ్రమల రంగాల అభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలు రాష్ట్ర పురోగతికి ఎంతో దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు.మంత్రి మరెన్నో సంవత్సరాలు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తూ, ఆయన నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ప్రసాద్, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూంపల్లి రాఘవ రెడ్డి, అంతగిరి బాలపోచయ్య, నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకన్న,మాజీ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు వినయ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మచ్చ రాజేశం,వీరేశం, రజినీకాంత్ ,సర్పంచ్ ల ఫోరమ్ మాజీ అధ్యక్షులు చల్ల నారాయణ,మాజీ సర్పంచ్ లు యాదగిరి గౌడ్, పోతారాజు పర్శరాములు ,మాజీ మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జ్యోతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఒగ్గు రమేష్,యువజన సంఘాల అధ్యక్షులు, వార్డు సభ్యులు రేగుల కార్తీక్, మైనార్టీఅధ్యక్షులు జమాల్ ,యువజనకాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎర్రోజుసంతోష్ ,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,గ్రామ శాఖ అధ్యక్షులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నిజాంసాగర్ మండలానికి ప్రీ ప్రైమరీ పాఠశాల మంజూరు

విజేత నిజాంసాగర్ ప్రతినిధి : కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ప్రాథమిక విద్యాభివృద్ధిలో భాగంగా నిజాంసాగర్ మండలంలోని ఎంపీపీఎస్ అచంపేట్ ఎంపీపీ ఎస్ అచ్చంపేట పాఠశాలకు ప్రీ ప్రైమరీ పాఠశాల మంజూరైనట్లు మండల విద్యాశాఖ అధికారి శ్రీ వై. తిరుపతి రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. ప్రీ ప్రైమరీ తరగతుల ద్వారా విద్యార్థుల్లో పాఠశాల పట్ల ఆసక్తి పెంపొందడంతో పాటు వారి మానసిక, సామాజిక మరియు భాషా నైపుణ్యాల అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఎంపీపీ ఎస్ అచ్చంపేట పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు, బోధన–అభ్యాస సామగ్రి మరియు ప్రత్యేక తరగతి గదుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకుని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆయన కోరారు.ప్రీ ప్రైమరీ తరగతుల ద్వారా విద్యార్థులకు ఆటల ద్వారా నేర్చుకునే విధానాన్ని అమలు చేసి, భవిష్యత్తు విద్యకు బలమైన పునాది వేయనున్నట్లు ఎంఈఓ వై. తిరుపతి రెడ్డి తెలిపారు.

# రైతుల మహా గర్జన సమరభేరి తేదీ మార్పు పోలాడి రామారావు



విజేత కరీంనగర్ ప్రతినిధి : రైతుల సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన రైతుల మహాగర్జన సమరభేరి తేదీని అనివార్య కారణాలవల్ల వాయిదా వేసినట్లు రైతు నాయకుడు పోలాడి రామారావు తెలిపారు రైతుల పంటలకు గిట్టుబాటు ధర రుణమాఫీ ఉచిత విద్యుత్ వంటి డిమాండ్ల సాధన కోసం ఈ కార్యక్రమం నిర్వహించాల్సి ఉంది కొత్త తేదీని త్వరలో ప్రకటిస్తామని వేదిక వివరాలు కూడా వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు ఈ తేదీ మార్పును గమనించి రైతులు రైతు సంఘాల నాయకులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## సిరిసిల్ల చేపలు పట్టే ప్రయత్నంలో విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి



విజేత కరీంనగర్ ప్రతినిధి : రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావు పేట మండలం లో విద్యుత్ వైరుతో చేపల పట్టేందుకు ప్రయత్నిస్తూ బానోత్ శర్మన్ 48 అనే వ్యక్తి విద్యుత్ శాఖ మృతి చెందాడు శుక్రవారం సాయంత్రం లక్ష్మి పూర్ తండా సమీపంలోని వాగులో విషాదం చోటుచేసుకుంది కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

## వివోఏ ల సమ్మె 12వ రోజు బతుకమ్మలతో నిరసన



విజేత కరీంనగర్ ప్రతినిధి : రాజన్న సిరిసిల్ల జిల్లా మానకొండూర్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండలంలో వి ఓ ఏ ల సమ్మె 12వ రోజుకు చేరుకుంది వి ఓ ఏలు బతుకమ్మలతో నిరసన తెలిపారు ఈ నిరసనలో అధ్యక్షురాలు బాల లక్ష్మి కార్యదర్శి బంగారు అంజలి కోశాధికారి ఉమారాణి మరియు వివిధ గ్రామాల నుండి సంధ్య రేణుక నిర్మల ఇందిరా అరుణ సహా పలువురు పాల్గొన్నారు

## ఆత్మ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన కొండం రాజిరెడ్డి కి ఘన సన్మానం



విజేత,ముస్తాబాద్ ముస్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో సిరిసిల్ల డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన కొండం రాజి రెడ్డి మరియు డైరెక్టర్లుగా ఎన్నికైన కరెడ్ల కొండల్ రెడ్డి కి మరియు తుపాకుల శ్రీనివాస్ గౌడ్ కు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించండి

- బాదంపూడి లో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎన్రోల్మెంట్ డ్రైవ్
- ఎంఈఓ 2 సాయిబాబు



విజేత గోపాలపురం ; ఉంగుటూరు మండలం బాదంపూడి ఎన్రోల్మెంట్ డ్రైవ్ ఉంగుటూరు మండల విద్యాశాఖ అధికారి 2 పయ్యావుల సాయిబాబు వారి ఆధ్వర్యంలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించి, తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చదివించడం వల్ల కలిగే ప్రయోజనాలు తెలపడం జరిగినది. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు అందరూ వినియోగించుకొని, ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేయడం జరిగినది. తల్లికి వందనం, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, డిజిటల్ బోధన, పొందిన ఉపాధ్యాయులు, కంప్యూటర్ విద్య గురించి తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. రామకృష్ణ, ఉపాధ్యాయులు అల్లు శ్రీనివాసరావు, సింగవరపు శ్రీనివాసు, సి. ఆర్.ఎం. టి శ్రీ రవి కిషోర్, అంగన్వాడీ సిబ్బంది మరియు తల్లితండ్రులు పాల్గొన్నారు.

# దేవరపల్లి మాజీ ఎంపీపీకి నివాళులర్పించిన ఎమ్మెల్యేలు



విజేత గోపాలపురం ; దేవరపల్లి.మాజీ ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన ఎంఎల్ఏ ముప్పిడి తదితర ప్రముఖులుప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీలక్ష్మి నరసింహా ఇండస్ట్రీస్ వ్యవస్థాపకులు మాజీ దేవరపల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీకాకోళపు వెంకట నరసింహారావు అనారోగ్యంతో చికిత్స పొందుతూ చెన్నైలో బుధవారం మృతి చెందారు వారి కుమారులు పాపారావు గుప్తా. కాళీకృష్ణ .కాశీ విశ్వనాథం. లను పలువురు ప్రముఖులు శనివారం పరామర్శించి నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారుగోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు కొవ్వూరు శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మాజీ శాసనసభ్యులు తలారి వెంకటరావు పరమేశు బయోటెక్ మేనేజింగ్ డైరక్టర్ ఉపేంద్ర రెడ్డి చైర్మన్ ఆనంద్ యర్నగూడెం సొసైటీ అధ్యక్షులు పెన్మెత్స సుబ్బరాజు తెదేపా నాయకులు సుంకర దుర్గారావు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు

# ఎలవానెల్లూరు గ్రామంలో కొలువైన శ్రీలక్ష్మినరసింహ స్వామివారికి మండల పూజలు



విజేత, రామసముద్రం మండలంలోని ఎలావానెల్లూరు గ్రామంలో శ్రీలక్ష్మి నరసింహ స్వామినూతన ఆలయం, విగ్రహ ప్రతిష్ట 42 వ రోజు సందర్బంగా శ్రీలక్ష్మి నరసింహ స్వామివారికి మండలపూజలు ఘనంగా నిర్వహించారు ఆలయ ప్రాంగణాన్ని పచ్చని తోరణాలు కట్టి అలంకరణ చేశారు,ఆలయ ప్రధాన అర్చకులు కులశేఖర్ బటర్ శనివారం ఉదయం స్వామివారి ఆలయాన్ని శుద్ధి చేసి మూల విగ్రహానికి గంధం, పన్నీరు జలంతో వేదమంత్రాలతో అభిషేకాలు, అర్చనలు నిర్వహించి పలు రకాల పుష్పాలతో స్వామి వారిని అలంకరణ చేసి స్వామి వారికి మంగళహారతులు పట్టి శ్రీ లక్ష్మి నరసింహా స్వామివారిని భక్తులకు దర్శనం కల్పించి తీర్థప్రసాధాలు అందజేశారు.ఆలయం వద్ద గ్రామస్థులు ఆధ్వర్యంలో భజనకార్యక్రమం నిర్వహించారు.

# శ్రీ మద్ది దేవాలయం ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం..



విజేత, జంగారెడ్డిగూడెం ప్రతినిధి : ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం, గురవాయిగూడెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి దేవస్థానానికి 11 మందితో కూడిన ధర్మకర్తల మండలి సభ్యులు శనివారం ప్రమాణస్వీకారం చేశారు. పాలకమండలి సభ్యులుగా రాజాన సత్యనారాయణ,శ్రీమతి ఓబిళ్ళనేని సూర్యభవానీ, చింతపల్లి రత్నసురేష్,,ధూళిపాళ్ల సూర్యచంద్ర వెంకట ప్రభాకరరావు, శ్రీమతి వల్లూరి సునీత, శ్రీమతి జగన్నాధం వెంకటమ్మ,శ్రీమతి తిరుమలశెట్టి నాగ వరలక్ష్మి అనీల,దూనబోయిన నారాయణ మూర్తి,గెడా దుర్గా హరిసాగర్ చందు,నడిపల్లి విద్యాధర్, శ్రీమతి ఆరుగొల్లు సావిత్రి ప్రమాణ స్వీకారం చేశారు. వీరితో పాటు శ్రీ స్వామి వారి దేవస్థానం సీనియర్ అర్చకులు వేదాంతం వెంకటాచార్యులు ఎక్స్ అఫిషియో మెంబరుగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం శ్రీ స్వామి వారి దేవస్థాన కార్యాలయం లో జరిగిన అత్యవసర ధర్మకర్తల మండలి సమావేశంలో ధర్మకర్తల మండలి అద్యక్షునిగా రాజన సత్య నారాయణ (పండు) ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్, కొవ్వూరు శాసన సభ్యులు ముప్పిడి వేంకటేశ్వర రావు, తాడేపల్లిగూడెం శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, మాజీ లోక్ సభ సభ్యురాలు శ్రేమతి తోట సీతామహాలక్ష్మి మరియు ఇతర కూటమి నాయకులు,ఆలయ అసిస్టెంట్ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారిణి ఆర్.వి.చందన తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ చేసిన అధికారులకు ఘనంగా వీడ్కోలు..




విజేత, ఏలూరు ప్రతినిధి: ఏలూరు జిల్లా పోలీస్ శాఖ లో సుదీర్ఘ కాలం పాటు విశిష్ట సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందుతున్న ముగ్గురు పోలీస్ అధి కారులకు ఘన వీడ్కో లు పలికారు. ఏలూరు జిల్లా ఎస్పీకె. ప్రతాప్ శివ కిషోర్, ఆదేశాల పై ఏఆర్ అదనపు ఎస్పీ జి. ముని రాజా ఆధ్వర్యంలో శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరం లో ఉద్యోగ విరమణ పొందిన అధికారులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. రిజర్వు సబ్ ఇన్స్పెక్టర్ మర్రి సత్యనారాయణ,సత్యఅసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, నూజివీడు స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఎమ్. అర్లప్ప ఉద్యోగ విరమణ చేశారు.కార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ జి ముని రాజా మాట్లాడుతూ దశా బ్దాల పాటు పోలీస్ శాఖలో ఎన్నో సవాళ్ల ను ఎదు ర్కొంటూ, శాంతి భద్రత ల పరిరక్షణలో మరియు ప్రజల రక్షణ లో ఈ అధి కారులు చూపిన అంకితభావం, క్రమ శిక్షణ ఎనలేనివి అని కొనియాడారు. తమ సుదీర్ఘ సర్వీసులో జిల్లా పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ట లను పెంచేలా పనిచేసి నందుకు గాను ఎస్పీ తరపు న మరియు ఉన్నతాధి కారుల తరపున ప్రత్యేక అభినందనలు మరియు ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగ విరమణ అనేది ఒక బాధ్యత నుండి మరొక కొత్త జీవితంలోకి అడుగు పెట్టడం లాంటిది. శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, ప్రశాంతం గా మరియు ఆరోగ్యం గా గడపాలని పోలీస్ శాఖ మన స్ఫూర్తిగా ఆకాంక్షిస్తోంది అన్నారు. ఉద్యోగ విరమణ పొందుతున్న అధికారు లకు అందవలసిన ప్రభుత్వ నిధులు మరియు రిటైర్మెంట్ బెనిఫిట్స్ సకాలంలో అందేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉద్యోగ విరమణ చేస్తున్నటువంటి అధికారులకు పోలీస్ అధికారులు కో-పరేటివ్ సంఘంలో పొదుపు చేసిన సొమ్ములకు సంబంధించి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఏ ఓ షేక్ మస్తాన్, పోలీస్ ప్రధాన కార్యా లయం సూపరిం టెండెంట్ లు నాగేశ్వర రావు, శ్రీమతి సువర్చల, ఇన్స్పెక్టర్ బాల కృష్ణ, ఏఆర్ ఆర్ ఐ పవన్ కుమార్, సతీష్, ఆర్ ఎస్ ఐ లు, ఏలూరు జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు ఆర్ నాగేశ్వర రావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అమరావతిలో 114 సంస్థలకు భూముల కేటాయింపు..

- 114 సంస్థలకు 1,269 ఎకరాల భూమిని కేటాయించామన్న మంత్రి నారాయణ
- వీటిలో 70 ప్రభుత్వ సంస్థలు, 44 ప్రైవేటు సంస్థలు ఉన్నాయని వెల్లడి
- తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదన్న మంత్రి



విజేత, ఏపీ బ్యూరో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి భూ కేటాయింపులు, నిర్మాణ పనుల పురోగతిపై మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి. నారాయణ కీలక వివరాలను వెల్లడించారు. రాజధానిలో భూ కేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.అమరావతిలో ఇప్పటివరకు మొత్తం 114 సంస్థలకు 1,269 ఎకరాల భూమిని కేటాయించారు. ఇందులో 70 ప్రభుత్వ సంస్థలు, 44 ప్రైవేటు సంస్థలు ఉన్నాయి. అయితే, ఈ మొత్తం 114 సంస్థల్లో 3 సంస్థలు కొన్ని కారణాల వల్ల తమ కేటాయింపులను రద్దు చేసుకోగా, మరో 3 సంస్థలకు గతంలో కేటాయించిన స్థలానికి బదులుగా వేరే చోట భూమిని కేటాయించినట్లు మంత్రి వివరించారు.అమరావతిలో స్టూడియోలు లేదా ఇతర సంస్థల స్థాపన కోసం తెలుగు చలనచిత్ర పరిశ్రమ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రతిపాదనలు రాలేదని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. అయితే, ముంబైకి చెందిన కొన్ని ప్రముఖ సినీ, వ్యాపార సంస్థలు అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు, భూముల కోసం ముందుకు వచ్చాయని తెలిపారు. రాజధానిలో భూములు కోరుతూ ముందుకు వచ్చే సంస్థల ఆర్థిక సామర్థ్యాన్ని నిశితంగా పరిశీలించిన తర్వాతే కేటాయింపులు జరుగుతాయని మంత్రి చెప్పారు. అందుకోసం సంస్థల ఫైనాన్షియల్ స్టేట్మెంట్లు, బ్యాలెన్స్ షీట్లను సమర్పించాలని కోరుతున్నట్లు వెల్లడించారు.రాజధాని నిర్మాణ పనులకు ఎలాంటి డీజిల్ కొరత లేదని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా భారీ నిర్మాణాలను వాయిదా వేసుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించినప్పటికీ, అమరావతి రాష్ట్ర భవిష్యత్తు, రాజధాని కావడంతో పనులను ఎక్కడా ఆపకుండా కొనసాగిస్తున్నామని చెప్పారు.రాజధాని కోసం 29 వేల మంది రైతులు ఎంతో నమ్మకంతో తమ భూములను త్యాగం చేశారని, కానీ గత ఐదేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తిగా నిలిచిపోయిందని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా పనులను నిలిపివేస్తే రైతులు కోలుకోలేని విధంగా నష్టపోతారని, వారి ప్రయోజనాలను కాపాడటమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని నారాయణ పేర్కొన్నారు. రైతులు ఇబ్బంది పడకుండా రాజధాని నిర్మాణాన్ని మరింత వేగవంతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

# ఎంపీపీ గొల్లపల్లి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం




విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి : మండల పరిషత్ కార్యాలయంలోఎంపీపీ గొల్లపల్లి బుజ్జి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు,మండల స్థాయి అధికారులు హాజరయ్యారు.గత సమావేశాల్లో లేవనెత్తిన స్థానిక సమస్యలపై ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి అధికారులను వివరాలు కోరుతూ,పనుల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధిలో అధికారులు పారదర్శకంగా,బాధ్యతాయుతంగా పనిచేయాలని స్పష్టం చేశారు.వచ్చే ఖరీఫ్ సీజన్ను దృష్టిలో ఉంచుకుని రైతులకు నాణ్యమైన విత్తనాలు,వ్యవసాయ పరికరాలు సమయానికి అందేలా వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.అలాగే గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.మండల పరిధిలో వివిధ శాఖల్లో బదిలీపై వెళ్లుతున్న ఉద్యోగులకు ఈ సమావేశంలో ఘనంగా వీడ్కోలు పలికారు.అలాగే నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధికారులకు ప్రజాప్రతినిధులు కలిసి ఆత్మీయ స్వాగతం అందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామరాజు వర్మ, వైస్ ఎంపీపీలు చిక్కాల రాజలక్ష్మి లక్ష్మణరావు, సాదే లోవరాజు,ఎంపీటీసీలు పసల సూరిబాబు, కొప్పుల బాబ్జి, బుద్ధ సత్యవతి, కాలారి గిరీష ,లింగంపర్తి, ఏలేశ్వరం సొసైటీ అధ్యక్షులు పెంటకోట మోహన్,సూతి బూరయ్యతో పాటు పలువురు మండల శాఖల అధికారులు పాల్గొన్నారు.

Printed , published and owned by Dr.B.ANIL KUMAR ,@ 407 tharnaka, Hyderabad, Telangana state.Published at DAIWIK PUBLICATIONS Pvt.Ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , warangal dist.telangana state , Editor Dr.B.ANILKUMAR ,RNI TELTEL/2021/81079,cell : 7702866885 , vijethatelugudaily@gmail.com.

# రూటు మార్చిన పవన్..!

- తెలంగాణ కేంద్రంగా పవన్ కీలక నిర్ణయం..!!
- జూన్ 2న తెలంగాణ జనసేన కీలక నేతలతో పవన్ బేటి..
- తెలంగాణలో పార్టీ బలోపేతానికి పవన్ ప్రత్యేక దృష్టి..



విజేత, ఏపీ బ్యూరో : తెలంగాణలో పార్టీ బలోపేతంపై జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారు. రాష్ట్రంలో పార్టీని మరింత విస్తరించేందుకు ఆయన వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో జూన్ 2న తెలంగాణ జనసేన కీలక నేతలతో పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ఈ సమావేశంలో తెలంగాణలో పార్టీ ప్రస్తుత పరిస్థితి, భవిష్యత్ కార్యాచరణ, ప్రజల్లో పార్టీని మరింతగా తీసుకెళ్లే మార్గాలపై చర్చ జరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా గ్రామ స్థాయి నుంచి నగర స్థాయి వరకు పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయాలని పవన్ భావిస్తున్నట్లు సమాచారం. ఇటీవల తెలంగాణ రాజకీయాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో పవన్ కళ్యాణ్ దృష్టి తెలంగాణపై మరింతగా కేంద్రీకృతమైంది. యువత, మధ్య తరగతి ప్రజలు, ఉద్యోగార్థుల్లో జనసేనకు పెరుగుతున్న ఆదరణను పార్టీ బలంగా మార్చే దిశగా కార్యాచరణ రూపొందించే అవకాశం ఉంది.త్వరలో జరగనున్న గ్రేటర్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్‌లో పార్టీ స్థాయిని పెంచేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. భవిష్యత్ అసెంబ్లీ ఎన్నికలను కూడా లక్ష్యంగా పెట్టుకుని ఇప్పటి నుంచే బూత్ స్థాయి బలపరిచే పనులపై పవన్ నాయకత్వం దృష్టి పెట్టింది. హైదరాబాద్ లో జరిగే ఎన్నికల్లో జనసేన బలం పెంచుకుంటూ, స్థానాలను సొంతం చేసుకునే విధంగా పవన్ దిశా నిర్దేశం చేసే అవకాశం కనిపిస్తోంది. ఏపీలోని స్థిరమైన రాజకీయ శక్తిగా ఎదిగిన తర్వాత, ఇప్పుడు తెలంగాణలో కూడా పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఆయన అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగానే జూన్ 2న తెలంగాణ జనసేన కీలక నేతలతో సమావేశం ఏర్పాటు చేసినట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. దీంతో ఈ భేటీలో పవన్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారు, ఏం చెప్పబోతున్నారనేది ఆసక్తి కరంగా మారుతోంది.

# ఉద్యోగ విరమణ పొందుతున్న పోలీసులకు ఘన సన్మానం

**- పూలమాలలు, దుస్సాలువాలతో ఘనంగా సన్మానించిన ఎస్పీ వకుల్ జిందల్**



విజేత, గుంటూరు ప్రతినిధి : విధులు నిర్వహించడం ఎంతో కష్టతరమైన పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం పనిచేయడం ఎంతో గర్వించదగిన విషయం, ఎన్నో ఆటుపోట్లను అధిగమించి, గుంటూరు జిల్లా పోలీస్ శాఖకు ఒక్కొక్కరు సుమారు 40 సంవత్సరాలు పైబడి సేవలందించినందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పేర్కొన్నారు. వ్యక్తిగత జీవితం, కుటుంబ జీవితానికి ప్రాధాన్యత ఇస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, కుటుంబసభ్యులు, స్నేహితులతో సుఖంగా, సంతోషంగా గడపాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శనివా రం ఉద్యోగ విరమణ పొందు తున్న ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, ఏఆర్ హెడ్ కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ ఘనంగా సత్కరించారు. పోలీస్ శాఖలో ఎన్నో ఆటుపోట్లను దాటుకుని ఆరోగ్యంగా ఉద్యోగ విరమణ పొందటం చాలా సంతోషకరమైన విషయం. ఒక్కొక్కరు సుమారు 44,43,42,41,37,36 సంవత్సరాలు వివిధ స్థాయిల్లో పోలీస్ శాఖకు సేవలందించడం సామాన్య విషయం కాదని,అప్పట్లో నక్సలిజం, అరకొర సదుపాయాలు, రవాణా సౌకర్యాల కొరత మొదలగు ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని ఆరోగ్యంగా ఉద్యోగ విరమణ పొందటం ఎంతో సంతోషకరమైన విషయం అని ఎస్పీ తెలిపారు. ఎస్సై ఎస్.కె సలాం, ఎస్ఐ ఎం. బ్రహ్మయ్య, ఏ ఎస్ ఐ లు కే రాజశేఖర్ బాబు, అన్వర్ భాషా, ఎస్కే సత్తార్, రాధా కృష్ణ మూర్తి, కానిస్టేబుళ్లు సిహెచ్ చంద్ర శేఖర్ రావు, నున్న సాంబశివరావు, ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ లు కరిముల్లా ఖాన్, ఎస్ వరప్రసాద్ రావు ఉద్యోగ విరమణ చేసిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీలు జీవి రమణమూర్తి, (అడ్మిన్) , ఏ. హనుమంతు(ఏఆర్), ఎస్ బి డిఎస్పీ అలహరి. శ్రీనివాస్, వెల్ఫేర్ ఆర్ఐ సురేష్, జిల్లా పోలీస్ అసోసియేషన్ సభ్యులు లక్ష్మయ్య, కరిముల్లా, హుస్సేన్, మైల. సాంబశివ రావు, ఎస్పీ పి ఆర్ ఓ శ్రీనివాస రావు,పోలీస్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు దళవాయి సుబ్రహ్మణ్యం, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా చూడాలి..




విజేత, అమలాపురం ప్రతినిధి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పి గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ వేసవి కాలంలో తాగునీటి సమస్యలపై గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ఫిర్యాదులు అందుతున్నాయని గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న స్పెషల్ ఆఫీసర్లు ఎంసెంపై ప్రత్యేక దృష్టించాలని ఈ గ్రామంలోనూ త్రాగునీరు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా గ్రామాల నుంచి వచ్చే ఇతర సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసిందని ధాన్యం కొనుగోలు లక్ష్యాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.అలాగే రైతులు అవసరాలకు అనుగుణంగా అదనపు లఖ్యాలు కోసం ప్రతిపాదనను పంపించినట్లు వివరించారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుగానే క్షేత్రస్థాయిలో పర్యటించి పనులు పరిశీలించే నాయకత్వం అవసరమని ఉపముఖ్యమంత్రి సూచనలు చేశారని ఆయన సూచనలతో మరింత వేగంగా ప్రత్యేక చొరవ చూపుతున్నమని ఎమ్మెల్యే అభిప్రాయం వ్యక్తం చేశారు. రానున్న పుష్కరాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్వచ్ఛమైన నీరు మరియు అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అధికారులందరూ అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై ప్రత్యేక చొరవ చూపాలని అలాగే పి గన్నవరం మండలంలో మానేపల్లి గ్రామంలో ఎన్నో ఏళ్ల నుంచి విద్యుత్ సమస్యలు తో సతమవుతున్న ప్రజలకు ప్రత్యేక కానుకగా మానేపల్లి గ్రామానికి విద్యుత్ సబ్స్టేషన్ మంజూరైనట్లు త్వరలోనే పనులు ప్రారంభిస్తారని ఆయన అన్నారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు స్పెషల్ ఆఫీసర్లు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మంచితనం.. మానవత్వం.. అంజిబాబు సొంతం

- భీమవరంలో ఘనంగా ఎమ్మెల్యే అంజిబాబు పుట్టినరోజు వేడుకలు
- మీ ఆదరణ అభిమానం మరువలేను .. ఎమ్మెల్యే అంజిబాబు



విజేత, భీమవరం : భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) పుట్టినరోజు వేడుకలను భీమవరం శ్రీ కృష్ణదేవరాయ కళ్యాణ మండలంలో శనివారం నిర్వహించారు. జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు, వీర మహిళలు, తెలుగు మహిళలు తరలివచ్చి ఎమ్మెల్యే అంజిబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. గజమాలతో ఎమ్మెల్యే అంజిబాబు ను సత్కరించారు. కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ ప్రజలతో కలిసి నడిచే వ్యక్తి, పేద ప్రజల అభ్యున్నతే ఎమ్మెల్యే అంజిబాబు ధ్యేయమని అన్నారు. రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ, రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్షి , జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరరావు మాట్లాడుతూ ప్రజలకోసం ఆలోచిస్తూ ప్రజలమెచ్చిన నాయకుడు ఎమ్మెల్యే అంజిబాబు అని అన్నారు. ప్రతిఒక్కరిని ప్రేమతో పలకరిస్తూ ఆప్యాయంగా దగ్గరకు చేర్చుకుని వారి అవసరాలు తీర్చే విధంగా కృషి చేయడంలో ఆయన మించిన నాయకుడు లేరని అన్నారు. మీ ఆదరణ అభిమానం మరువలేను .. ఎమ్మెల్యే అంజిబాబు మీరు నాపై చూపించిన ఆదరణ అభిమానం ఎప్పటికి మరువలేనని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. భీమవరం నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని, ఎన్ డీఏ కూటమి ప్రభుత్వం నియోజక వర్గానికి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. అదే విధంగా ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు తమ వంతుగా సహాయ సహకారాలను కూడా అందిస్తామన్నారు. పేదరికంతో ఏ విద్యార్థి కూడా విద్యకు దూరంగా ఉండకూడదన్నారు. కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, ఎఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు, సొసైటీ బ్యాంక్ చైర్మన్లు, డైరెక్టర్లు, వివిధ దేవాలయాల చైర్మన్లు, పాలకవర్గ సభ్యులు, కూటమి రాష్ట్ర, జిల్లా నాయకులు, ఎంపీపీ, ఎంపీటీసీలు, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్లు, మాజీ ఉప సర్పంచ్లు, జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు, వీర మహిళలు, తెలుగు మహిళలు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించాలి

- కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ డా త్రిమూర్తులు సౌజన్యంతో ఇంటర్ విద్యార్థికి రూ 40 వేలు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే అంజిబాబు




విజేత, భీమవరం : ప్రతిభ కలవారిని ప్రతిభావంతులను ప్రోత్సహిస్తే మరింత రాణిస్తారని, అటువంటి వారికి దాతలు అందిస్తున్న సహకారం అద్వితీయమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం కృష్ణదేవరాయ కళ్యాణ మండలంలో ఎమ్మెల్యే అంజిబాబు పుట్టినరోజు సందర్భంగా శనివారం ఆచంట కు చెందిన విద్యార్థి వీరవల్లి జ్ఞాన నాగ వర్షిణి కు రాష్ట్ర కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ చైర్మన్ డా గంటా త్రిమూర్తులు సౌజన్యంతో రూ 40 వేలు ఉన్నత విద్యకు ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందించారు. దాతలందిస్తున్న సహాయ సహకారాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలని అన్నారు. కార్పొరేషన్ చైర్మన్ డా గంటా త్రిమూర్తులు మాట్లాడుతూ ఆచంటకు చెందిన వీరవల్లి జ్ఞాన నాగ హర్షిణి పదో తరగతిలో 570 మార్కులతో ఉత్తమ ఫలితాలను సాధించిందని, ఉన్నత చదువుల నిమిత్తం రూ 40 వేలు సహకారం అందిస్తున్నామన్నారు. పేదరికంతో ఇబ్బందులు పడుతున్న ప్రతిభ కలిగిన విద్యార్థులకు మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. కార్యక్రమంలో విద్యార్థి తల్లి లోహిదాసు నాగ మల్లీశ్వరి, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# వృద్ధుల ఆశ్రమంలో ఎమ్మెల్యే అంజిబాబు పుట్టినరోజు వేడుకలు

## 50 మంది వృద్ధులకు భోజనం అందించిన ఎమ్మెల్యే అంజిబాబు సతీమణి సత్యవాణి



విజేత, భీమవరం : భీమవరం వీరమ్మ పార్క్ సెంటర్ లోని ప్రేమాలయం వృద్ధుల ఆశ్రమంలో రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు పుట్టినరోజు సందర్భంగా శనివారం భీమావరపు సురేష్ కుమార్, భీమావరపు పెద్దిరాజు అధ్వర్యంలో 50 మంది వృద్ధులకు భోజనం అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే అంజిబాబు సతీమణి సత్యవాణి కేక్ కట్ చేసి వృద్ధులకు స్వయంగా భోజనం వడ్డించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మద్దుల రాము, చెల్లబోయిన గోవింద్, గంగాధర్ తిలక్, ఫిరోజ్, చెరుకు తిరుపతిరావు, గంధం శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవ చేయడం మనందరి నైతిక బాధ్యత



విజేత, భీమవరం : సమాజ సేవ చేయడం మనందరి నైతిక బాధ్యత అని, మహిళలు ఆర్థికంగా ఆదుకోవాలనే సంకల్పంతో కుట్టు మిషన్లు అందించడం గొప్ప విశేషమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం గునుపూడిలోని రాజ్ ట్రస్ట్ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే అంజిబాబు పుట్టినరోజు వేడుకలను నిర్వహించి 50 మంది మహిళలకు కుట్టు మిషన్లు, 500 మంది వృద్ధులకు పెన్షన్లు, 300 మంది లేప్రసి పెన్షన్లు అందించారు. ముందుగా ఎమ్మెల్యే అంజిబాబు కేక్ కట్ చేసి మాట్లాడారు. ప్రతినెల క్రమం తప్పకుండా ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. రాజ్ ట్రస్ట్ గంటా రాజ్ కుమార్ అందిస్తున్న సేవలను కొనియాడారు. రాజ్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గంటా రాజ్ కుమార్ మాట్లాడుతూ అందరూ అభిమానించే నాయకుడు ఎమ్మెల్యే అంజిబాబు అని, ఆయన పుట్టినరోజు వేడుకలను మా ట్రస్ట్ అధ్వర్యంలో చేయడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం 50 మంది మహిళలకు కుట్టు మిషన్లు, 500 మంది వృద్ధులకు పెన్షన్లు, 300 మంది లేప్రసి పెన్షన్లు ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో గంటా ఆనంద్ కుమార్, ఇంద్రాణి, కిరణ్ బాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి న్యూటన్, ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటి డైరెక్టర్ సుంకర దాసు, కొప్పినిడి శ్రీనివాస్, నల్లం చిట్టిబాబు, రెడ్డి సత్తిబాబు, బ్యాంక్ బాబీ మహిళలు పాల్గొన్నారు.

# మానవత్వం చూపిన ఎమ్మెల్యే బొలిశెట్టి



విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: స్థానిక సి.డబ్ల్యూ.సి గోదాము ల వద్ద మొక్కజొన్న లోడులతో వచ్చి, రోజుల తరబడి దిగుమతి కాక నిరీక్షిస్తున్న లారీ డ్రైవర్ల దుస్థితి చూసి శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ చలించిపోయారు. తెలంగాణ నుండి మొక్కజొన్న లోడుతో వచ్చిన లారీల లోడ్‌ను అన్‌లోడ్ చేయకుండా సి.డబ్ల్యు.సి గోదాముల నిర్వాహకులు కాలయాపన చేస్తున్న తీరుపై డ్రైవర్లు ఎమ్మెల్యేను కలసి తమ దీనస్థితిని విన్నవించుకున్నా రు. దీనిపై తక్షణమే స్పందిం చిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అక్కడి పరిస్థితిని సమీక్షించారు. అనంతరం మార్కెట్ కమిటీ అధికారులతో ఫోన్లో మాట్లాడి, రోజుల తరబడి లారీలను నిలిపి ఉంచడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మొక్కజొన్న లోడ్‌ను దిగుమతి చేసుకోవా లని, లేనిపక్షంలో తానే స్వయంగా వచ్చి లోడు దిగుమతి చేయించి డ్రైవర్లను పంపించే ఏర్పాటు చేస్తానని అధికారులను హెచ్చరించారు. డ్రైవర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు. అదే సమయంలో, రోజుల తరబడి సరైన తిండి లేక ఇబ్బంది పడుతున్న డ్రైవర్ల ఆకలిని గమనించిన ఎమ్మెల్యే, వారికి తక్షణమే భోజన వసతి కల్పించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. భవిష్యత్తులో డ్రైవర్లకు ఏ సమస్య వచ్చినా నేరుగా తనకు తెలపవచ్చని వారికి భరోసా ఇచ్చారు. తమ కష్టాలను వినడమే కాకుండా, అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తూ, తమ ఆకలి తీర్చిన ఎమ్మెల్యే స్థాయి వ్యక్తి యొక్క మంచితనానికి, స్పందనకు లారీ డ్రైవర్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ట్రాన్స్కో అధికారులకు భూములు ఇచ్చిన యాజమాన్యులకు.. ప్రభుత్వ ధర కంటే 200 శాతం పరిహారం పెంపు - జె సి వైఖోం





విజేత,అమలాపురం ప్రతినిధి : 216 జాతీయ రహదారి వెంబడి విద్యుత్ టవర్లు ఎత్తు పెంచి ,పునర్నిర్మించడంలో భూ ములు ఇచ్చిన భూ యజమానులకు ప్రభుత్వ ధర కంటే 200 శాతం పరిహా,రం పెంచి ఎకరాకు కోటి రూపాయలు చొప్పున సెంటు భూమి ఖరీదు లక్ష గా నిర్ణయించి ఇవ్వనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోం నైదియాదేవి వెల్లడించారు.శనివారం స్థానిక కలెక్టర్ కార్యాలయం లో రెవెన్యూ, జాతీయ రహదారులు ట్రాన్స్కో అధికారులు, భూములు ఇచ్చిన భూ యజమాన్యా లతో జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్య క్షతన భూ యజమాన్యా లకు నష్ట పరిహారాలు అం దించే అంశంపై సంప్ర దిం పులు కమిటీ సమావేశం నిర్వ హించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూకోనసీమ జిల్లా పరిధిలోని 216 జాతీయ రహదారి వెంబడి, రాజోలు మరియు మామిడికుదురు మండలా లలో తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ లైన్లను పునర్నిర్మించేందుకు జిల్లా పరిపాలన, రక్షణ, భద్రత అంశాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం వేగంగా అడు గులు వేస్తోందన్నారు ప్రస్తుతం 6 మీటర్ల ఎత్తులో ఉన్న 130 కేవీ విద్యుత్ లైన్లకు సంబంధించిన 8 టవర్ల ఎత్తును 12 మీటర్ల కు పెంచేలా నూతన టవర్ల ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియపై ఉన్నత స్థాయి సంప్రదిం పుల కమిటీ సమావేశం నిర్వహించారు. జాతీయ రహదారుల సంస్థ అధికారులు, ట్రాన్స్కో ప్రతినిధులు మరియు భూ యజమానులతో ఈ కీలక సమావేశం నిర్వహించారు ప్రజా భద్రత ప్రాంతీయ ప్రగతిని దృష్టిలో ఉంచుకు ని ఈ ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్య తతో చేపడుతున్నట్లు స్పష్టం చేశారు.216 జాతీయ రహదారి విస్తరణ, ఆధునీకరణ పనుల్లో భాగంగా రాజోలు, మామిడి కుదురు మండలాల పరిధిలో కేవలం 6 మీటర్ల ఎత్తులో ఉన్న 130 కేవీ విద్యుత్ లైన్లు భవిష్య త్తులో ప్రజల భద్రతకు, రవాణాకు తీవ్ర అంతరా యం కలిగించే అవకాశం ఉందని ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం గా, ఆయా ప్రాంతాల్లోని 8 విద్యుత్ టవర్లను తొల గించి, వాటి స్థానంలో 12 మీటర్ల ఎత్తు గల నూతన టవర్లను నిర్మిం చాల్సి ఉందని ఈ నూతన టవర్ల ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ విషయంలో భూములు కోల్పోతున్న రైతులకు, యజమానులకు ఎలాంటి అన్యాయం జరగకుండా ప్రభు త్వం పూర్తి పారదర్శకంగా వ్యవహరించి ఎకరం విలువను కోటి రూపా యలకు పెంచుతూ సెంటు ధర లక్షగా నిర్ణయించ డం జరిగిందన్నారు.భూ యజ మానుల ప్రయోజనాలను కాపాడాలనే సంకల్పంతో సెంటు ధరణి రూ లక్షగా నిర్ణయించి ఇచ్చేందుకు సంప్రదింపుల కమిటీ ద్వారా నిర్ణయించ డమైనదన్నారు.జాతీయ రహదారుల సంస్థ, ట్రాన్స్ కో అధికారులు సమన్వ యంతో వ్యవహరించి, భూ యజమా నులకు చెల్లించా ల్సిన పరిహార ప్రక్రియను ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతం చేయాలని జాతీయ రహదారుల డివిజన ల్ ఇంజనీర్ నిక్కి ని ఆదేశిం చారు అభివృద్ధి పనులకు భూ యజమా నులు సైతం సానుకూ లం గా స్పందించి, సహకరించా లని ఆమె కోరారు. ఈ ప్రాజె క్టును నిర్దేశిత కాలపరిమితి లోగా పూర్తి చేసి, ఈ ప్రాం తంలో విద్యుత్ సరఫరా భద్రతను మెరుగుపరచడమే జిల్లా యంత్రాలను ప్రధాన లక్ష్యమన్నారు. టవర్లు ఏర్పా టుకు ఉప యోగించిన స్థలానికే కాకుండా వైర్లు వెంబడి ఉన్న కారిడార్కు చెట్లు పంట నష్టానికి పరిహారాలు అందించడం జరు గుతుం దన్నారు. భూ ఆధారిత రైతు కుటుంబాల హక్కులు పరిరక్షిస్తూ అన్ని రకాల చట్టా న్యాయపరమైన ప్రక్రియలను పాటిస్తూ పారదర్శకంగా పనిచే సి భూ యాజమాన్యాలకు తగిన పరిహారం సమయంలో అందజేసే ప్రయత్నం జరుగు తోందన్నారు. ఈ ప్రక్రియ ఈ ప్రాంత అభివృ ద్ధికి, రహదారి భద్రతకు, విద్యుత్ సరఫరా సామ ర్థ్యానికి కీలకమైనద న్నారు ఈ సందర్భంగా రైతులు తమ పొలాలలో విద్యుత్తు లైను మధ్యలో వెళుతుందని ఒక పక్కకు మార్చాలని కోరగా సాంకే తిక అంశాలను పరిగణన లో తీసు కొని సాధ్యాసా ధ్యాల పై తగు చర్యలు గైకొనడం జరుగుతుంద న్నారు. ఈ టవర్లు ఏర్పాటుకు 39 సెంట్లు భూమిని ప్రతిపా దించడం జరిగిందన్నారు.ఈ సంప్రదిం పుల కమిటీ సమావేశంలో ఆర్డీవో జి మమ్మీ, జాతీయ రహ దారుల విభాగం ఉన్నతా ధికారులు, ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్కో ఈ ఈ శ్రీనివాస రావు, భూసేకరణ సెక్షన్ సూపరిం టెండెంట్ సుబ్బ రాజు రాజోలు, తాసిల్దార్ భాస్కర రావు, మామిడి కుదురు ఉప తాసిల్దార్ అబ్రహం, సంబంధిత మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది మరి యు భూములు కోల్పో తున్న రైతులు, యజమానులు పాల్గొన్నారు.

# 15 ఏళ్ల మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

## - వీరన్నపాలెంలో నూతన మంచినీటి ట్యాంకులను ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



విజేత జీలుగుమిల్లి : బుట్టాయిగూడెం మండలం వీరన్న పాలెం గ్రామంలో దశాబ్దకాలంగా కొనసాగుతున్న మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటి ట్యాంకులను పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు శనివారం ప్రారంభించారు. గ్రామ ప్రజలు తమకు త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని ఇటీవల ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన ఆయన అధికారులతో సమన్వయం చేసి కేవలం వారం రోజుల వ్యవధిలోనే త్రాగునీటి సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురావడం విశేషంగ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు గ్రామస్థులు, మహిళలు, యువకులు ఘన స్వాగతం పలికి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. నూతన మంచినీటి ట్యాంకులను ప్రారంభించిన అనంతరం గ్రామ ప్రజలతో సమావేశమై వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రజలు సంతోషంగా, ఆరోగ్యంగా జీవించేలా తాగునీరు, రహదారులు, విద్యుత్, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వెంటనే స్పందించడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని, వీరన్న పాలెం గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారం అందుకు నిదర్శనమని అన్నారు.అలాగే గ్రామంలో ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న ఓ నిరుపేద వ్యక్తికి ఎమ్మెల్యే స్వయంగా ఆర్థిక సహాయం అందజేసి తన సేవాభావాన్ని చాటుకున్నారు. గ్రామ యువత క్రీడల్లో రాణించాలని ఆకాంక్షిస్తూ క్రికెట్ కిట్ కొనుగోలుకు నగదు సహాయం అందించారు. యువత క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, గ్రామాల్లో ఎటువంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు. పోలవరం నియోజకవర్గంలోని ప్రతి గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.